teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 5 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 4 జూన్ 2025 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలి సమావేశం

**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశం**



న్యూ ఢిల్లీ, జూన్ 03 (తీన్మార్ న్యూస్): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు మంత్రి మండలి సమావేశం జరగనుంది. ఈ ఏడాది ఏప్రిల్ 22న జరిగిన పెహల్గామ్ దాడి, ఆ తర్వాత ప్రతీకార చర్యలో భాగంగా ఆపరేషన్ సిందూర్ తర్వాత జరుగుతున్న తొలి సమావేశం ఇదే. ప్రతిపక్షాలు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలనే డిమాండ్‌ను

మిగతా 2 లో



## వర్షాల నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ వ్యవస్థ ఏర్పాటు

అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

.. వివరాలు 2లో



## ఎర్రగడ్డ మానసిక రోగుల ఆసుపత్రిలో తీవ్ర విషాదం

ఫుడ్ పాయిజన్ తో 30 మందికి పైగా అస్వస్థతకు గురి కార్డియాక్ అరెస్ట్‌తో కరణ్ అనే రోగి మృతి

.. వివరాలు 2లో




## రామేశ్వరం వెళ్లే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త

చర్లపల్లి -రామనాథపురం మధ్య ప్రత్యేక రైళ్ళు

.. వివరాలు 2లో




# మోస్తరు వర్షాలు

## తెలంగాణలో రాగల రెండురోజుల పాటు వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి
గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు



తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరువర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల,రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలోవర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది.

## ప్రజల విజ్ఞప్తులకు ప్రభుత్వం పరిష్కారానికి కీలక నిర్ణయం


జూన్ 10 నుంచి ప్రజలకు అందుబాటులో ప్రజా ప్రతినిధులు

సరికొత్త కార్యక్రమానికి టీపీసీసీ శ్రీకారం



తెలంగాణ బ్యూరో, జూన్ 03 (తీన్మార్ న్యూస్): ప్రజల నుంచి వచ్చే విజ్ఞప్తులను ప్రభుత్వం చేత పరిష్కరించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 10 నుంచి గాంధీ భవన్ లో ప్రజలకు అందుబాటులో ప్రజా ప్రతినిధులు ఉండేలా సరికొత్త కార్యక్రమానికి టీపీసీసీ శ్రీకారం

మిగతా 2 లో



## రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల ప్రారంభం

గ్రామ స్థాయిలోనే భూ సమస్యల పరిష్కరమే ఉద్దేశం

ఖమ్మం, జూన్ 03 (తీన్మార్ న్యూస్): భూ సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించే ఉద్దేశంతో ప్రభుత్వం తలపెట్టిన రెవెన్యూ సదస్సులు మంగళవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మొదలయ్యాయి. అన్ని రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్ నేతృత్వంలోని బృందం 'ప్రజల వద్దకే రెవెన్యూ నినాదంతో' కొత్త రెవెన్యూ చట్టంపై అవగాహన, భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నారు. రెవెన్యూ సేవలను సరళతరం

మిగతా 2 లో

## నకిలీ విత్తనాల నిర్మూలనకు పోలీసు శాఖ చర్యలు

నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన కేసులు నమోదు

విత్తన వ్యాపారులను, కంపెనీలను హెచ్చరికలు జారీ

వర్షాకాలం మొదలవడంతో రైతులు పంటలు ప్రారంభించడానికి సిద్ధం అవుతున్నారు. అయితే ఇదే అదనుగా నకిలీ విత్తన కంపెనీలు, వ్యాపారులతో కలిసి రైతులను నట్టేట ముంచడానికి రెడీ అవుతూ ఉంటాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో నకిలీ విత్తనాల అమ్మకాలను అరికట్టేందుకు పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటోంది.




హైదరాబాద్, జూన్ 03 (తీన్మార్ న్యూస్): రైతులను మోసం చేస్తూ నకిలీ, నాసిరకం విత్తనాలు అమ్మితే ప్రివెన్షన్ ఆఫ్ డ్యామేజ్ టు పబ్లిక్ ప్రాపర్టీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని విత్తన వ్యాపారులను, కంపెనీలను హెచ్చరించారు. ఇటీవల ఖమ్మం, నల్గొండ, వికారాబాద్, గద్వాల్, రాచకొండ, వరంగల్, రామగుండం వంటి ప్రాంతాల్లో దాడులు చేసిన పోలీసులు నకిలీ విత్తనాలు, నిషేధిత

మిగతా 2 లో

## తెలంగాణలో ఎవరూ ప్లాస్టిక్ వాడొద్దు

పర్యావరణాన్ని నష్టపరచొద్దు

ప్లాస్టిక్ రహిత స్టేట్ కి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

అటవీశాఖ మంత్రి కొండా సురేఖ పిలుపు



02

## తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన మహిళా సెక్స్ వర్కర్ల సంఖ్య

ఇటీవల కాలంలో భారీగా పెరుగుదల మహిళా సెక్స్ వర్కర్ల సంఖ్య 9,95,499గా అంచనా



02

## వ్యూహాలపై కార్పొరేటర్లకు కిషన్‌రెడ్డి దిశానిర్దేశం

జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతో కిషన్‌రెడ్డి భేటీ



హైదరాబాద్, జూన్ 03 (తీన్మార్ న్యూస్): జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతో నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి భేటీ అయ్యారు. బుధవారం జరుగబోయే బల్దియా సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహాలపై కార్పొరేటర్లకు కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. బస్తీ పర్యటనలో దృష్టికి వచ్చిన

మిగతా 2 లో



## జూన్ 5న తెలంగాణ కేబినెట్ సమావేశం

అభివృద్ధి, పరిపాలనా అంశాలపై చర్చించనున్న కేబినెట్

హైదరాబాద్, జూన్ 03 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో కొనసాగుతోన్న తెలంగాణ ప్రభుత్వం కీలక అభివృద్ధి, పరిపాలనా అంశాలపై చర్చించేందుకు జూన్ 5న కేబినెట్ సమావేశం నిర్వహించనుంది. మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కీలక

మిగతా 2 లో

## కాళేశ్వరం కమిషన్ కెసిఆర్‌కు నోటీసులకు నిరసనగా ధర్నా

ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి భారీ ధర్నాకు పిలుపు



హైదరాబాద్, జూన్ 03 (తీన్మార్ న్యూస్): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నోటీసులు ఇచ్చినందుకు నిరసనగా తెలంగాణ జాగృతి భారీ ధర్నాకు పిలుపునిచ్చింది. ఈరోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ మహాధర్నా ఇందిరా పార్క్ వద్ద జరగనుంది. ఈ ధర్నాను తెలంగాణ జాగృతి

మిగతా 2 లో



02

## అడ్డుకోవడానికి చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశాం

ఇంకా ఏం ప్రయత్నాలు చేయాలో అవి కూడా చేస్తాం

రెండ్రోజుల్లో ఈ అంశంపై మరిన్ని వివరాలు వెల్లడిస్తాం

బనకచర్ల ప్రాజెక్టుపై మంత్రి ఉత్తమ్ కీలక వ్యాఖ్యలు

# మోస్తరు వర్షాలు

తెలంగాణ బ్యూరో, జూన్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరువర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల,రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలోవర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో జనగామ, మహబూబ్నగర్, వనపర్తి, నారాయణపేట, వికారాబాద్తో పాటు పలు జిల్లాల్లో తేలికపాలి వర్షాలు కురిశాయి. అత్యధికంగా జనగామ జిల్లా వడ్లకొండలో 1.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.



## రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల ప్రారంభం



మొదటి పేజీ తరువాయి

చేయడంతో పాటు భూ సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి -2025 చట్టాన్ని తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఈ చట్టంపై ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పైలట్ ప్రాజక్టు కింద జిల్లాకో మండలాన్ని ఎంపిక చేసి అవగాహన సదస్సులు నిర్వహించారు. తాజాగా ప్రభుత్వ ఆదేశాలతో మంగళవారం నుంచి ఈ నెల 20వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు. నేటి నుంచి అధికారులు మండలాల్లోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు. ఖమ్మం జిల్లాలో రెవెన్యూ సదస్సును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించగా మిగతా జిల్లాల్లోనూ అధికారులు రెవెన్యూ సదస్సులు కొనసాగిస్తున్నారు.

## ఎర్రగడ్డ మానసిక రోగుల ఆసుపత్రిలో తీవ్ర విషాదం

హైదరాబాద్, జూన్ 03 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్లోని ఎర్రగడ్డ మానసిక రోగుల ఆసుపత్రిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఫుడ్ పాయిజన్ కారణంగా 30 మందికి పైగా మానసిక రోగులు అస్వస్థతకు గురయ్యారు. ఇందులో కార్డియాక్ అరెస్ట్తో కరణ్ అనే రోగి మృతిచెందారు. ప్రస్తుతం అస్వస్థతకు గురైన అందరికీ మెరుగైన చికిత్స అందిస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే ఆసుపత్రికి వచ్చిన వైద్యాధికారులు ఫుడ్ పాయిజన్పై ఆరా తీస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఫుడ్ పాయిజన్కు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వ్యూహాలపై కార్పొరేటర్లకు కిషన్రెడ్డి దిశానిర్దేశం

మొదటి పేజీ తరువాయి

సమస్యలను జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో లేవనెత్తాలని సూచించారు. వర్షాకాలం సన్నద్ధతపై ప్రశ్నించాలని దిశానిర్దేశం చేశారు. గుల్జార్హౌస్ అగ్నిప్రమాద ఘటనపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రశ్నించాలని చెప్పారు. కాగా, చార్మినార్ గుల్జార్హౌస్లో భారీ అగ్నిప్రమాదం జరిగి 17 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. షార్ట్ సర్క్యూట్ ద్వారా ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా అధికారులు నిర్ధారించారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతులకు ఒక్కొక్కరికి రూ. 5లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు.

## జూన్ 5న తెలంగాణ కేబినెట్ సమావేశం

మొదటి పేజీ తరువాయి

నిర్ణయాలకు వేదికకానుంది. ఈ సమావేశంలో పలు ముఖ్య అంశాలపై చర్చ జరగనుంది. ముఖ్యంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఇచ్చిన నివేదికపై ఈ సమావేశంలో విశ్లేషణ జరగనుంది. పాత పింఛన్ విధానం, ప్రమోషన్లు, బదిలీలు, ఖాళీల భర్తీ తదితర అంశాలపై తీసుకునే నిర్ణయాల కోసం ఇది కీలకంగా మారింది. వివాదాస్పదంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ విభాగాలు సమర్పించిన నివేదికలపై కేబినెట్లో చర్చించనున్నారు. లోపాల పరిశీలన, బాధ్యుల నిర్ధారణ, తదుపరి చర్యలపై మంత్రివర్గం నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. యువత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలు అంశంపై కూడ కేబినెట్ చర్చించనుంది. ఇందులో భాగంగా యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, స్కిల్లింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి అంశాలు చర్చకు రానున్నాయి. ఈ సమావేశం ద్వారా రాష్ట్ర పరిపాలనలో కీలక మలుపులు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో సానుకూల నిర్ణయాలు తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి.



## వర్షాల నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ వ్యవస్థ ఏర్పాటు

హైదరాబాద్, జూన్ 03 (తీన్మార్ న్యూస్): ప్రస్తుత సీజన్ను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ నగరంలో వర్షాలు, వరదల వంటి పరిస్థితులు తలెత్తినప్పుడు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షించడానికి వీలుగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వర్షాలు పడినప్పుడు నగరంలో ట్రాఫిక్తో పాటు ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీసు, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. వర్షాకాల సన్నద్ధతపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారుల సమావేశంలో పరిస్థితిని సమీక్షించారు. అవసరానికి అనుగుణంగా 24 గంటల పాటు ఎమర్జెన్సీ టీమ్స్ అందుబాటులో ఉండాలని చెప్పారు. జంట నగరాల్లో గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పనులకు సంబంధించిన పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల కోర్ అర్బన్ రీజియన్లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ ప్రాంతంలోని చెరువులు,



నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించిన ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు చెప్పారు. డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ సీఎస్ రామకృష్ణారావుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రామేశ్వరం వెళ్లే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త

తెలంగాణ బ్యూరో, జూన్ 03 (తీన్మార్ న్యూస్): తమిళనాడులో ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామేశ్వరం వెళ్లే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. చర్లపల్లి -రామనాథపురం మధ్య ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు పేర్కొంది. చర్లపల్లి- రామనాథపురం (07695) రైలు ఈ నెల 11 నుంచి 25 వరకు ప్రతి బుధవారం రాకపోకలు సాగిస్తుందని చెప్పింది. అలాగే, రామనాథపురం నుంచి చర్లపల్లి (07696) రైలు ఈ నెల 13 నుంచి 27 వరకు ప్రతి శుక్రవారం రైలు అందుబాటులో ఉంటుందని పేర్కొంది. రైలు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, చెన్నై ఎగ్మోర్, చెంగల్పట్టు, విల్లుపురం, చిదంబరం, సిర్కాజీ, మయిలదుతురై, తిరువూర్, తిరుతురైపూండి, అదిరంపట్టణం, పుదుకొట్టై, అర్ణతాంగి, కారైకుడి, శివగంగ, మానమాదురై స్టేషన్లలో రైలు ఆగుతుందని పేర్కొంది. రైలులో ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్లు ఉన్నాయని వివరించి







## కాళేశ్వరం కమిషన్ "కెసిఆర్" కు నోటీసులకు నిరసనగా ధర్నా

మొదటి పేజీ తరువాయి

అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వయంగా నేతృత్వం వహించనున్నారు. కేంద్ర సంస్థలు కేసీఆర్పై టార్గెట్ చేసినట్లు ఆరోపిస్తూ, ఇది రాజకీయ కుట్రగా అభివర్ణిస్తూ జాగృతి నిరసన కార్యక్రమాన్ని చేపట్టనుంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్కు సంబంధించి విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికల అనంతరం కేసీఆర్కు నోటీసులు రావడం, దానిపై తెలంగాణ భవనుల నుండి కార్యకర్తల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ మహాధర్నా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ మాజీ సీఎం ప్రతిష్టను దెబ్బతీయాలని జరుగుతున్న చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జాగృతి ఈ నిరసన చేపడుతోందని కవిత పేర్కొన్నారు. ఈ మహాధర్నాలో జాగృతి కార్యకర్తలు, తెలంగాణ సంస్కృతి సంఘాల ప్రతినిధులు, నాయకులు భారీగా పాల్గొనే అవకాశం ఉంది. అధికార సంస్థల నిర్ణయాలను ప్రశ్నించే స్థాయిలో ఇది కీలక కార్యక్రమంగా మారనుంది.

## అడ్డుకోవడానికి చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశాం

హైదరాబాద్, జూన్ 03 (తీన్మార్ న్యూస్): బనకచర్ల ప్రాజెక్టుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియా ప్రతినిధులతో ఉత్తమ్ చిట్చాట్ నిర్వహించారు. బనకచర్లను అడ్డుకోవడానికి చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశాం. ఇంకా ఏం ప్రయత్నాలు చేయాలో అవి కూడా చేస్తామని తెలిపారు. రెండ్రోజుల్లో ఈ అంశంపై మరిన్ని వివరాలు వెల్లడిస్తా అని అన్నారు. చాలా తీవ్రంగా తాము బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ విషయాన్ని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకెళ్లాం. తమ అభ్యంతరాలు ఏంటో క్లియర్గా చెప్పామని అన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ను ఎట్టి పరిస్థితుల్లో మేం ఒప్పుకోం. త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని కీలక ప్రకటన చేశారు. ఇదిలా ఉంటే బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వం కేంద్రం ముందుకు ప్రతిపాదనలు తీసుకెళ్లనుంది. పోలవరం నుంచి బనకచర్లకు నీటి తరలింపు ప్రాజెక్టుపై కేంద్ర ఆర్థిక శాఖకు రాష్ట్ర అధికారులు పూర్తి వివరాలు అందించనున్నారు. రూ.81 వేల కోట్లతో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. ఈ ప్రాజెక్టుతో రైతులు, ప్రజలకు కలిగే ప్రయోజనాలను ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర ఆర్థిక, నీటిపారుదల శాఖ అధికారులు వివరించనున్నారు. గత నెలలో జరిగిన భేటీల్లో ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలను ప్రధాని, ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు వివరించిన విషయం తెలిసిందే.





## ప్రజల విజ్ఞప్తులకు ప్రభుత్వం పరిష్కారానికి కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

చుట్టింది. ఇదివరకే మంత్రులతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహిస్తుండగా తాజాగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు ప్రతి రోజు ఇద్దరు ప్రజా ప్రతినిధులు గాంధీ భవన్ లో అందుబాటులో ఉండేలా కార్యక్రమం రూపొందించారు. జూన్ 10వ తేదీ నుంచి ప్రతి రోజు ఉదయం 10బ గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అందుబాటులో ఉంటారు. వీరు ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను స్వీకరించి వాటిని ప్రభుత్వం చేత పరిష్కరించేలా కృషి చేయనున్నట్లు టీ పీసీసీ ఓ ప్రకటనలో వెల్లడించింది. తొలుత రోజుకు ఇద్దరు కార్పొరేషన్ చైర్మన్ లు గాంధీ భవన్ లో అందుబాటులో ఉండనుండగా ఆ తర్వాత ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రతి రోజు ఇద్దరు చొప్పున గాంధీ భవన్ లో ప్రజలకు అందుబాటులో ఉండనున్నారు.

**నేటి మళ్లీ మంత్రులతో ముఖాముఖీ:**

అనివార్య కారణాలతో ఆగిపోయిన గాంధీ భవన్ లో మంత్రులతో ముఖాముఖీ కార్యక్రమం నేటి నుంచి మళ్లీ పునః ప్రారంభం కాబోతున్నది. నేడు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు అందుబాటులో ఉండనున్నారు. ప్రజా పాలన లో భాగంగా మంత్రులతో ముఖాముఖీ కార్యక్రమాన్ని 2024 లో టీపీసీసీ ప్రారంభించారు. అయితే ఇటీవల ఈ కార్యక్రమాన్ని అనివార్య కారణాల వల్ల నిర్వహించడం లేదు. ఈ క్రమంలో పీసీసీ చీఫ్ చొరవతో నేటి నుంచి తిరిగి ప్రారంభించనున్నట్లు పార్టీ తెలిపింది.

## తెలంగాణలో ఎవరూ ప్లాస్టిక్ వాడొద్దు

హైదరాబాద్, జూన్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రాన్ని ప్లాస్టిక్ రహిత స్టేట్గా చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అటవీశాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. తెలంగాణలో ఎవరూ ప్లాస్టిక్ వాడొద్దని పర్యావరణాన్ని నష్టపరచొద్దని మంత్రి చెప్పారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) పోస్టరును మంగళవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2025 సందర్భంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అనే థీమ్తో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ఈ పోస్టర్లు పర్యావరణం, వన్యప్రాణులు, మానవ ఆరోగ్యంపై ప్లాస్టిక్ కాలుష్యం వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయన్నారు.

స్థిరమైన పద్ధతులను అవలంభించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, రీసైక్లింగ్ చేయడం, సరైన వ్యర్థాల నిర్వహణ అవసరాన్ని మంత్రి నొక్కి చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో సమాజ భాగస్వామ్యాన్ని, వ్యక్తులు పాల్గొనేలా ప్రోత్సహించి ప్లాస్టిక్ కాలుష్యానికి వ్యతిరేకంగా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ సూచించారు. పర్యావరణ సమస్యలను పరిష్కరించడంలో, స్థిరత్వాన్ని ప్రోత్సహించడంలో రాష్ట్రం ప్రభుత్వ నిబద్ధతను మంత్రి నొక్కి చెప్పారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో టీజీ పీసీబీ మెంబర్ సెక్రటరీ గుగులోత్ రవి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన మహిళా సెక్స్ వర్కర్ల సంఖ్య



తెలంగాణ బ్యూరో, జూన్ 03 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాలు అయిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో మహిళా సెక్స్ వర్కర్ల సంఖ్య ఇటీవల కాలంలో భారీగా పెరుగుతుంది. ఇటీవల విడుదలైన నివేదికలు, అధ్యయనాల ఆధారంగా రెండు రాష్ట్రాలు గణనీయమైన సంఖ్యలో మహిళా సెక్స్ వర్కర్లను కలిగి ఉన్నాయని తెలుస్తోంది. 2025 జూన్ 2న ప్రచురితమైన "ప్రోగ్రామాటిక్ మాపింగ్ అండ్ పాపులషన్ సైజ్ ఎస్టిమేషన్" అధ్యయనం భారతదేశంలో మహిళా సెక్స్ వర్కర్ల మొత్తం సంఖ్య 9,95,499గా అంచనా వేసింది. ఇందులో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ టాప్ జాబితాలో ఉన్నాయి. ఇందులో కర్ణాటక 15.4%తో మొదటి స్థానంలో ఉంది. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ 12.0%తో రెండవ స్థానంలో, మహారాష్ట్ర 9.6%తో మూడో స్థానంలో, ఢిల్లీ 8.9%తో నాల్గవ స్థానంలో, తెలంగాణ 7.6%తో ఐదవ స్థానంలో ఉన్నాయి. ఈ ఐదు రాష్ట్రాలు దేశంలోని మొత్తం మహిళా సెక్స్ వర్కర్లలో 53% ఉన్నట్లు తాజా నివేదిక తెలిపింది. అలాగే రెడ్ లైట్ హాట్స్పాట్లలో (సెక్స్ వర్క్ జరిగే ప్రాంతాలు) తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. సెక్స్ వర్కర్ల సాంద్రత పరంగా ఒక్కో హాట్స్పాట్లో సగటున 38 మంది సెక్స్ వర్కర్లు ఉన్నారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో నిలిచింది.

**నకిలీ విత్తనాల నిర్మూలనకు పోలీసు శాఖ చర్యలు**

హెర్బిసైడ్-టాలరెంట్ (B.G. III) కాటన్ విత్తనాలు, నాసిరకం పురుగుమందులను స్వాధీనం చేసుకున్నారు. డీజీపీ జితేందర్ నేతృత్వంలో పోలీసు, వ్యవసాయ శాఖ, విత్తన సంస్థ అధికారులతో కూడిన జాయింట్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి, నకిలీ విత్తనాల విక్రయాలపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధం అవుతోంది. సీడ్స్ యాక్ట్, ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ యాక్ట్, భారతీయ న్యాయ సంహిత కింద కేసులు నమోదుచేస్తామని వార్నింగ్ ఇచ్చారు.

## ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలి సమావేశం

మొదటి పేజీ తరువాయి

వినిపిస్తున్న నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. తాజాగా పశ్చిమ బెంగాల్లో జరిగిన సభలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ ఆపరేషన్ సిందూ ఇంకా కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఉగ్రవాదానికి సమాధానంగానే ఇది అనుక్షణం కొనసాగుతుందని అన్నారు. ఇటీవల సింగపూర్ పర్యటనలో ఉన్న చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్(సీడీఎస్) అనిల్ చౌహాన్ మాట్లాడుతూ పాకిస్తాన్పై దాడి చేసే క్రమంలో భారత్ కూడా ఫైటర్ జెట్లను కోల్పోయిందని అన్నారు. ప్రారంభంలో కొన్ని తప్పులు జరిగాయని ఆయన అంగీకరిస్తూనే, వాటిని సరిదిద్దినట్టు వెల్లడించారు. సీడీఎస్ అనిల్ వ్యాఖ్యలతో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలపై పట్టు బిగించారు. అధికార బీజేపీ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తోందని ఖర్గే ఆరోపణలు చేశారు. ఎన్నికల కోసం ప్రధాని మోడీ భారత సైన్యం పరాక్రమాన్ని వ్యక్తిగతంగా వాడుకుంటున్నారని విమర్శించారు.

# ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

**జిల్లాలో రైతుల అవసరాలకు కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి**

**పట్టణం అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక చేయండి**

**రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలి**

**అధికారులు అభివృద్ధిలో భాగస్వాములై ప్రజలకు సేవ చేయాలి**

**ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి**



మహబూబాబాద్ జిల్లా, జూన్ 03 (తీన్మార్ న్యూస్): మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, డిఎఫ్ఓ విశాల్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. వీరబ్రహ్మచారి, లతో కలిసి రాష్ట్ర, ఉమ్మడి జిల్లా, మహబూబాబాద్ అధికారులతో జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నారు.

# రెవెన్యూ గ్రామసభలను రైతులు వినియోగించుకోవాలి

**(2) రెవెన్యూ డివిజన్లు, (18) మండలాలు, (288) రెవెన్యూ గ్రామాలు**

**జిల్లాలో నేటి నుండి ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు**

**భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూభారతి నూతన రెవెన్యూ చట్టం**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, జూన్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం - 2025, రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం కోసం ఈ సదస్సులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేయనైనదనీ, జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టులో భాగంగా దంతాలపల్లి మండలంలో ఇప్పటికే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని అన్నారు. రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి ఉదయం 9 నుండి 4 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే స్థానిక తహసీల్దారులు పూర్తిస్థాయిలో సంబంధిత రెవెన్యూ గ్రామాలలో ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్య పరచామని, సమాచారం అందించడం జరిగిందన్నారు. మంగళవారం ఆయన మహబూబాబాద్ మండలం సింగారం, నెల్లికుదురు మండలం, వావిలాల రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న సదస్సులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం రెవెన్యూ గ్రామసభలను పక్కాగా నిర్వహించాలని దరఖాస్తుదారులకు ముందస్తు ఫారాలను ఇవ్వాలని వారి యొక్క దరఖాస్తులను పరిశీలించి స్వీకరించాలన్నారు. సదస్సులలో ప్రత్యేక హెల్ప్ డిస్కులను ఏర్పాటు చేయాలన్నారు, వాటి ద్వారా దరఖాస్తుదారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులను పూరించుటకు సహకరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ రోజు వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) కె. వీరబ్రహ్మచారి, కురవి మండలం తిరుమలపురం, మొగిలిచర్ల, రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న సదస్సులను పరిశీలించారు. ప్రజలకు అనువైన ప్రదేశాలు గ్రామపంచాయతీ, రైతు వేదికలు, తదితర ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలతో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సదస్సులు నిర్వహిస్తూ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు.

# కుల మతాలకు అతీతంగా యోగాను తప్పకుండా చేయాలి

**జిల్లా వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ పి. జగదీశ్వర్**



ములుగు, జూన్ 03 (తీన్మార్ న్యూస్): కుల మతాలకు అతీతంగా శాస్త్రీయమైన యోగాను ప్రజలందరూ తప్పకుండా చేయాలనీ జిల్లా వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ పి. జగదీశ్వర్ అన్నారు. యోగ అనేది ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో శాస్త్రీయంగా రుజువైనటువంటి విధానం అని, యోగా చేయడానికి ఎలాంటి వస్తువులు గాని సదుపాయాలు గాని ఏమీ అవసరం లేకుండా సహజంగా ఎవరింట్లో వారు చేసుకునే సులభమైన మార్గమని, మాకు టైం లేదు మేము చాలా బిజీగా ఉంటాము అనే వారు కూడా తప్పకుండా వారి ఆరోగ్యం కోసం సమయం కేటాయించుకొని యోగ చేయాలని, ప్రజలందరూ కూడా కుల మతాలకు అతీతంగా అపోహాలను పక్కనపెట్టి యోగాలో శాస్త్రీయమైనటువంటి ఆరోగ్య పద్ధతులను పాటించి ప్రజలందరూ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లా వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ పి జగదీశ్వర్ ప్రజలందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఆయుష్ యోగా టీచర్లు అయినటువంటి శ్రీ గురు శివకృష్ణ, కె హరిత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, డాక్టర్ జటాధర్, ఇతర వైద్యులు హెడ్నర్స్ రాధా, ఇతర వైద్య సిబ్బంది పాల్గొని యోగా చేయడం వారికి ఎంతో ఆనందాన్ని ఉత్సాహాన్ని అందించిందని వ్యక్తం చేశారు.

# మేడారం మహా జాతరకు శాశ్వత పనులు చేపట్టాలి

**అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి**

**భారీ వర్షాల కారణంగా నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి**

**సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సులు నిర్వహించాలి**

**రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



ములుగు జిల్లా, జూన్ 03 (తీన్మార్ న్యూస్): వచ్చే సంవత్సరం (2026)లో జరగనున్న మేడారం మహాజాతను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా అధికారులను ఆదేశించారు. వర్షాకాలం రాబోతున్నందున ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కొరకు ముందస్తు చర్యలు చేపట్టాలని, జిల్లాలో ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క రానున్న మేడారం మహా జాతరను, భారీ వర్షాలు పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, ఐటిడిఎ పిఓ చిత్ర మిశ్రా, డిఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో జరిగిన మహా మేడారం జాతర సందర్భంగా పనిచేసిన జిల్లా అధికారులు నేటికీ జిల్లా అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని, జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు.

ఇప్పటికే 33 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, రానున్న రోజులలో జాతరలో శ్వాశత పనులను నాణ్యతతో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. ముఖ్యంగా జాతర సమయంలో మేడారంలోని పరిసరాలు అపరిశుభ్రంగా మారకుండా భక్తులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేయాలని తెలిపారు. పూర్తిస్థాయిలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయడంతో పాటు నిరంతరం మంచినీటిని సరఫరా చేయాలని, గద్దెల ప్రాంతంలో భక్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, భక్తులు సులభతరంగా దర్శనాలు ముగించుకునే విధంగా క్యూ లైన్ లు, వాటి పై షేడ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే ఉన్న కారణంగా గ్రామాలలోని కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, నీరు ప్రవహించే కాలువలలోని గుర్రపు డెక్క మొక్కలను తొలగించాలని తెలిపారు. గత వర్షాకాలంలో జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రాణాలతో సిద్ధం చేసుకుని పలు చర్యలు తీసుకోవడంతో ఏలాంటి ప్రాణాలు నష్టం జరగలేదని అన్నారు. జిల్లా కేంద్రం నుండి ఏటూరునాగారం వరకు గల జాతీయ రహదారి ఇరువైపుల గల చెట్లను అటవీ శాఖ, ఆర్ అండ్ బి సిబ్బంది పర్యవేక్షించాలని, అందులో బలహీనమైన చెట్లను గుర్తించి వాటిని తొలగించాలని సూచించారు. జిల్లాలోని లోతట్టు గ్రామాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజారక్షణ దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాల కారణంగా ఏర్పడే వరద ప్రభావంతో రహదారులు దెబ్బతినకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, పూరిత పరిస్థితులలో ప్రజలకు త్రాగునీరు, ఆహారం పంపిణీపై దృష్టి సారించాలని తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని తెలిపారు. మండల అధికారులు సమన్వయంతో పని చేయాలని, మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. వర్షాకాలంలో ఏర్పడే ఆకస్మిక వరదలకు రక్షణ చర్యలు చేపట్టాలని, వరద ప్రభావిత రహదారులు, వంతెనల రక్షణకు ప్రత్యేక కార్యచరణ తయారు చేయాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఉంటే అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని, లైవ్ జాకెట్స్, చిన్న పడవలు, తాళ్లు, కటింగ్ పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. గతంలో అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని కటాఫ్ గ్రామాలను గుర్తించి ప్రజలను అవసరం మేరకు సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, 3 నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలోని కటాఫ్ గ్రామాలు, హాబిటేషన్ లలో ప్రభావిత ప్రాంతాలను గుర్తించి పూర్తి వివరాలు, తీసుకునే చర్యలపై నివేదిక రూపొందించి ఈ నెల 30వ తేదీలోగా అందించాలని తెలిపారు. పశువుల రక్షణపై దృష్టి సారించడంతో పాటు ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. వాగుల సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలకు అప్రమత్తత చర్యలపై అవగాహన కల్పించాలని, రెవెన్యూ, పోలీస్, పంచాయితీ శాఖల అధికారులు టీం గా పని చేయాలని, గ్రామాలలో శిథిలావస్థలో ఉండి కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను గుర్తించాలని, గ్రామానికి ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభావిత హాబిటేషన్లలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలలోని పాఠశాలలు, రైతు వేదికలకు తరలించాలని, త్రాగునీటి సరఫరాకు ప్రణాళిక రూపొందించాలని, క్లోరినేషన్, బ్లీచింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని తెలిపారు. గోదావరి, జంపన్న వాగు వద్ద నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ముందస్తు ఏర్పాట్లపై అందరిని అప్రమత్తం చేయాలని తెలిపారు. రెస్క్యూ బృందాన్ని సిద్ధం చేయాలని, ఎవరు చేపలు పట్టకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలోని మండలాలలో 3 నెలలకు సరిపడా సరుకులు తీసుకోవాలని, ఏజెన్సీ ఏరియాలలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. జూన్, జులై, ఆగస్టు నెలలో చౌక ధరల దుకాణాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రోడ్లు రహదారులు, వంతెనల మరమ్మత్తులపై చర్యలు తీసుకోవాలని, వర్షాకాలంలో భారీ వర్షాలతో పంట నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టి రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి వరద ప్రవాహాలపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రజల రక్షణ దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉండాలని, అన్ని శాఖల అధికారులతో గ్రూపు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. తప్పుడు సమాచారాలు ప్రచారంపై అప్రమత్తంగా ఉండాలని, ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు అందిస్తూ భరోసా ఇవ్వాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన వైద్య సేవలు అందించాలని, ఓ ఆర్ ఎస్, యాంటీబయోటిక్, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా విధులలో బదిలీల ప్రణాళిక తయారుచేసి అందించాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు ఫాగింగ్ మిషన్లు ఏర్పాటు చేసుకోవాలని, టెస్టింగ్ కిట్స్ సమకూర్చుకోవాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ప్రజల రక్షణ కోసం బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని, ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో జిల్లాలో ఏర్పడే ప్రకృతి వైపరీత్యాల పరిస్థితులలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేసి ప్రజలకు భరోసా అందించాలని తెలిపారు. భారీ వర్షాలను, మేడారం మహా జాతర జిల్లా యంత్రాంగం సవాల్ గా స్వీకరించి అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ పి రవీందర్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మండల అధికారులు, మేడారం పూజారులు, తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

యశంకర్ భూపాలపల్లి జిల్లా, జూన్ 03 (తీన్మార్ న్యూస్): వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన. ముందస్తు జాగ్రత్తలపై వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పంచాయతి రాజ్, డిఆర్డీఓ, విద్యా, ఆర్ డబ్ల్యూఎస్, సంక్షేమ శాఖల అధికారులు, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలు, జాగ్రత్తలను గురించి వివరించారు. వ్యాధి. ప్రబలిన తదుపరి చికిత్సలు చేయడం కంటే వ్యాధులు ప్రబల కుండా ముందస్తు చర్యలు చాలా ముఖ్యమని తెలిపారు. వానాకాలంలో మలేరియా, ఫైలేరియా, మెదడు వాపు, డెంగీ, చికెన్ గున్యా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఎప్పటికప్పుడు అన్ని.పరీక్షలు నిర్వహిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో అన్ని వ్యాధులను అరికట్టవచ్చని ఇందుకు గాను ప్రతి శుక్రవారం ప్రతి కుటుంబం తప్పని సరి డ్రై డే పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు. వర్షపు నీరు నిల్వ వల్ల దోమలు వ్యాప్తి జరుగుతుందని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి ఆయిల్ బాల్స్, గంభూషియా చేపలు వేసి దోమలు ప్రభల కుండా అరికట్టాలని తెలిపారు. దోమలు వ్యాప్తి జరుగకుండా ఫాగింగ్ చేయాలన్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ప్రాంతాల్లో మురుగునీరు నిల్వలు, వ్యర్థాలు లేకుండా పరిశుభ్రం చేయాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు వ్యక్తి గత పరిశుభ్రత అలాగే వ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు, అంగన్వాడీ. కేంద్రాల చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యాధులు. ప్రబలిన గ్రామాలల్లో వైద్య శిబిరాలు నిర్వహించి ఇంటింటి సర్వే చేసి వైద్య సేవలు అందించి వ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ర్యాపిడ్ టీములు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. సురక్షిత. మంచినీటి సరఫరా అత్యంత ముఖ్యమని ముందిగానే కుళాయిలు, మంచినీటి వైపు లైన్లు లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. మంచినీటి ట్యాంకులు ప్రతి 10 రోజులకు ఒకసారి పరిశుభ్రం చేయాలని, మంచినీటిని క్లోరిన్ వేయాలని తెలిపారు. డిఆర్డీఓ, మెప్మా అధికారులు మహిళా సంఘాల సమావేశాల్లో వ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. గతంలో జ్వరాలు ప్రబలిన ప్రాంతాలను హాట్ స్పాట్ గా గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరీక్షలు నిర్వహిస్తూ వ్యాధులు ప్రబల కుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా నవీన్, ఆసుపత్రుల సమన్వయ అధికారి డా శ్రీకాంత్, డిపిఓ వీరభద్రయ్య, డిఆర్డీఓ బాలకృష్ణ, బిసి సంక్షేమ అధికారి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అపారభగిరదుడు స్వరాష్ట్ర సాధకుడు మాజీ మంత్రి హరీష్ రావు

**హరీష్ రావుకు పాలాభిషేకం చేసిన అభిమానులు**

**జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు**

చిన్నకోడూర్, జూన్ 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ స్వరాష్ట్రకులు తెలంగాణ కరువు నివారణ కర్త నీటి ప్రాజెక్టుల ప్రధాత హరీష్ రావు అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. 53వ పుట్టినరోజు సందర్భంగా చిన్నకోడూరు మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం చౌరస్తాలో హరీష్ అన్న అభిమానులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ హరీష్ రావు సిద్దిపేట ప్రాంతానికి ఎమ్మెల్యేగా ఉండడము ఇక్కడి ప్రజల అదృష్టమని తెలంగాణలో సిద్దిపేటలో అగ్రగామిగా నిలిపి యావత్ భారతదేశం సిద్దిపేట ను చూసే విధంగా తీర్చిదిద్దారని సిద్దిపేట ప్రాంతం విద్యలో అభివృద్ధిలో ఆగ్రగామిగా ఉందని నిరంతరం ప్రజల కోసం పరితపించేవాడు హరీష్ రావు అని ఆయన వెయ్యి వసంతాలు ఆయురారోగ్యాలతో ఉండాలని పాలాభిషేకం చేయడం జరిగిందని అదేవిధంగా కేక్ కట్ చేసి ప్రజలకు పంచడం జరిగిందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ పానుగంటి రమేష్ చెరుకు పెద్దలు ఇట్టబోయిన బాల పోశయ్య ఇట్టబోయిన చిన్న పోశయ్య సుంచు రమేష్ బోష్య ప్రభాకర్ ఇట్ట పోయిన శేఖర్ కోరబోయిన శరత్ బాబు జంగిటి ఆనందం రెడ్డబోయిన నగేష్ రెడ్డబోయిన స్వామి పూసల మహేష్ ఎయ్య రాజయ్య జంగిటి శ్రీశైలం కోరబోయిన రవి రాగిరి సాయికుమార్ జంగిటి శివ ముదిరాజ్ సంఘం సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాల ద్వారా సాధ్యం




## ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు కృషి చేయాలి

### బడిబాట కార్యక్రమంపై అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూన్ 03 (తీన్మార్ న్యూస్(: ప్రభుత్వ పాఠశాలలలో అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రవేశాలను పొందేలా బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ.డి.ఓ.సి, కార్యాలయం లో లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులతో కూడిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 6వ తేదీ నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, డిజిటల్ విద్య , ఉపకార వేతనాలు, ఇతర ప్రోత్సాహకాల గురించి అందరికీ తెలియజేసి, వారందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 6 నుండి 14 సం. వయసు కలిగిన బడిఈడు పిల్లలందరిని గుర్తించి, సమీపంలోని బడికి వెళ్లేలాగా ప్రోత్సహించాలన్నారు. మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులతో, మహిళా సమాఖ్యల ద్వారా, వారి తల్లిదండ్రులతో మాట్లాడి, అర్హత కలిగిన తరగతుల్లో తిరిగి చేర్పించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో లభించే నాణ్యమైన విద్య గురించి అందరికీ అవగాహన కల్పించాలన్నారు. బడిబాట కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. బడిబాట కార్యక్రమంలో అధికారులు ప్రభుత్వ పాఠశాలలకు ఎవరైతే పిల్లలను పంపించడానికి ఇష్టపడటం లేదో దానికి గల కారణాలను నమోదు చేయాలన్నారు. ప్రతి ప్రధానోపాధ్యాయులు గ్రామాలలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు అందించే నాణ్యమైన విద్య గురించి వారికి అవగాహన కల్పించి తల్లిదండ్రుల యొక్క డబ్బు వృధా కాకుండా చూడాలన్నారు. జిల్లావ్యాప్తంగా రానున్న రెండు వారాల్లో శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను గుర్తించి వాటికి తగిన మరమ్మతులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఈ విద్యా సంవత్సరం పూర్తయ్య నాటికి జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు మట్టి ఇటుకలతో ప్రహరీ గోడల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. రానున్న ఐదు రోజుల్లో ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేసి అన్ని పాఠశాలలకు అందించాలని అధికారులను ఆదేశించారు. భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించి వారికి అవసరమైన వైద్య సదుపాయాలు మరియు పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఉల్లాసం యాప్ ద్వారా 15 సంవత్సరాల కంటే పైబడిన వయస్సు వారిలో నిరక్షరాశులను గుర్తించి వారికి అభ్యాసం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 100% అక్షరాస్యత సాధించే విధంగా తగిన ప్రణాళికలు రూపొందించాలన్నారు. అదేవిధంగా ఈ సమావేశంలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహనలో భాగంగా, పాఠశాలల్లోని ఎకో క్లబ్స్ ఆధ్వర్యంలో, సీడ్ బ్యాంకు ద్వారా విత్తనాలు ఎక్కువగా సేకరించిన పాఠశాలలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో 100% ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు.

ప్రతి పాఠశాలలో తులసి,చింత, ఉసిరి, వెలగ, మునగ మరియు కరివేపాకు చెట్లు విస్తృతంగా నాటాలన్నారు. జిల్లావ్యాప్తంగా అజోల్ల, బయోచార్, కంపోస్ట్ ఎరువుల తయారీ, ఇంకుడు గుంతల నిర్మాణం, ఫామ్ పౌండ్స్ నిర్మాణం వంటి అంశాలపై విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమన్వయ సమావేశంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు పి. పి.టి లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, మెప్మా పీడీ రాజేష్, జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఇందిర, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు, మండల విద్యాధికారులు, ఏపీఎంలు మరియు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ జిల్లా, జూన్ 03 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రానికి చెందిన బొల్లెపల్లి మంజుల అనే మహిళ లబ్ధిదారుకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఇంటి నిర్మాణ పనులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. సదరు మహిళా లబ్ధిదారు కుటుంబ సభ్యులు, అధికారులు, స్థానికుల సమక్షంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇంటి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణ పనులను వేగవంతంగా నెల రోజుల్లో పూర్తయ్యే విధంగా చూడాలని లబ్ధిదారు కుటుంబ సభ్యులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సూచించిన విధంగా వివిధ దశలకు ఇంటి నిర్మాణ బిల్లులను చెల్లించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు సంబంధించి ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలకు సంబంధిత బిల్లు జమ అవుతాయని అన్నారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ డీఈ సిద్ధార్థ నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణంలో బియ్యం పంపిణీని పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఐనవోలులోని రెండో రేషన్ దుకాణం ద్వారా బియ్యం పంపిణీ జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పరిశీలించారు. రేషన్ దుకాణానికి ఎన్ని క్వింటాల సన్న బియ్యం వచ్చిందని, ఇప్పటివరకు ఎంత పంపిణీ చేశారని సదరు డీలర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రేషన్ దుకాణం పరిధిలో ఎన్ని కొత్త రేషన్ కార్డులు వచ్చాయని, ఆ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బయోమెట్రిక్ వేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకుని, స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. రేషన్ దుకాణానికి వచ్చిన కార్డుదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. బియ్యం రెగ్యులర్ గా తీసుకెళ్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. కార్డుదారుకు బియ్యం తూకం వేసి అందిస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందించాలన్నారు. ఇబ్బందులు లేకుండా బియ్యం పంపిణీ జరగాలని డీలర్ కు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి కొమరయ్య, స్థానిక తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో రఘుపతి రెడ్డి, ఇతర అధికారులు,స్థానికులు పాల్గొన్నారు.

# హరిత వనాల పెంపకంలో భాగస్వామ్యం అవ్వాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా, జూన్ 03 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం హరిత మహోత్సవం 2025 సంవత్సరాలకు సంబంధించిన జిల్లా పరిది మానిటరింగ్ కమిటీ మీటింగ్ నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద డి.ఎఫ్.ఓ అనుజ్ అగర్వాల్ పాల్గొని జిల్లా అధికారులతో సమీక్షించడమైనది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025, 2026 సంవత్సరానికి గాను లక్ష్యాలను సాధింపులపై వివిధ శాఖల జిల్లా అధికారులతో మాట్లాడుతూ వారి వారి శాఖల లక్ష్యాల సాధింపుల పై కార్యాచరణ ప్రణాళికను మూడు రోజుల్లోగా తయారుచేసి నివేదికల సమర్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. హరితవనాల పెంచడం వలన పర్యావరణ సమతుల్యతను కాపాడడం, వానలు వాపస్ వచ్చేలా చేయడం, వాతావరణంలో ప్రాణవాయువును పెంచడం, కోతులకు పక్షులకు ఆహారాన్ని సమకూర్చేలా హరితవనాలను పెంచి జీవకోటికి మనుగడకు మొక్కలు పెంచడం ఎంతో అవసరం అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అంతరించిపోతున్న వృక్ష సంపద వలన మానవ మనుగడకే ప్రమాదమని అది గమనించి ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఐదు మొక్కలు పెంచినట్లయితే ప్రాణవాయును మన చుట్టూ ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదాని గుర్తు చేశారు. 2025, 2026 సంవత్సరానికి ప్రభుత్వం ఆమోదించిన వివిధ శాఖల వారీగా వన హోత్సవ మొక్కల పెంపకంకి 31,04,272, 25,51,248 లక్ష్య%శీ% గా నిర్ణయించడం జరిగిందని, ఇట్టి లక్ష్యాల సాధింపులపై జిల్లా అధికారులు వారి వారు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి మూడు రోజుల్లో ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నాడు. ఈ సందర్భంగా జిల్లా ఫారెస్ట్ అధికారి అనూస్ అగర్వాల్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్లు కొన్ని శాఖలు పూర్తి చేయలేదని, ఈ సంవత్సరం వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయవలసిందిగా సంబంధిత జిల్లా అధికారులకు సూచించారు. మొక్కలు నాటడమే లక్ష్యం కాకుండా వాటిని జియో టాకింగ్ చేసి మొక్కలు నాటిన ఫోటోలు వీడియోలు Meri LiFE Portal App లో అప్లోడ్ చేస్తూ నిరంతరం పర్యవేక్షణలో మొక్కలను పెంచాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, జెడి అగ్రికల్చర్ అనురాధ, డి సి ఓ నిరజతో పాటు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# బక్రీదు పండుగను ప్రశాంతంగా సజావుగా నిర్వహించుకుందాం

జనగామ జిల్లా, జూన్ 03 (తీన్మార్ న్యూస్): బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరం సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కోరారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో బక్రీద్ పండగను పురస్కరించుకొని డిసిపి రాజమహేంద్ర నాయక్ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ లతో కలిసి కలెక్టర్ ముస్లిం సోదరులతో హిందువులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోవధ నిషేధం గా పేర్కొన్నారు. గోమాతను పరిరక్షించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి వివాదాలు వచ్చిన పరిష్కరించుకోవాలి కానీ వివాదాలకు చోటియ్యరాదన్నారు.

పోలీస్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేపడుతుందని చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని గోవులను రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పండుగను పురస్కరించుకొని మాంసపు విక్రయాల వద్ద మున్సిపల్ సిబ్బంది పారిశుధ్య మెరుగు కు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో బక్రీదు పండుగను విజయవంతంగా నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరి సహకారం ఉండాలన్నారు. ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ అధికారి రాధాకిషన్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పోలీస్ శాఖ అధికారులు ముస్లిం, హిందూ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# దున్నుకునే వాళ్ళకి పట్టాలు ఇస్తాం

### భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు





జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూన్ 03 (తీన్మార్ న్యూస్): దున్నుకునే వాళ్ళకి అన్ని హక్కులు కల్పించి పట్టాలు ఇస్తామని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మంగళవారం గణపురం మండలం బుద్దారం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో ప్రజలు తమ భూములకు సంబంధించిన సమస్యపై దరఖాస్తులు ఇవ్వాలని ఇచ్చిన దరఖాస్తు ఆధారంగా తహసీల్దార్ విచారణ నిర్వహించి పట్టా జారీ చేస్తారని తెలిపారు. తహసీల్దార్ పనిచేయకపోతే, ఆర్డిఓకు, కలెక్టర్ పిర్యాదు చేయొచ్చని, వీళ్లు కూడా పరిష్కరించకపోతే ప్రభుత్వం ఉచిత సేవలతో ల్యాండ్ ట్రిబ్యునల్ కు వెళ్లడానికి భూ భారతి చట్టంలో అవకాశం కల్పించామని అన్నారు. ప్రజలు ఇతరులకు సమాచారం అందించి రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. భూ భారతిలో పట్టాలు ఇచ్చి హక్కులు కల్పిస్తామని తెలిపారు. ప్రజలు భూ భారతి సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సర్వే నెంబర్ లో రెండెకరాల భూమి ఉంటే ఒక ఎకరం మాత్రమే నమోదు జరిగిందని మిగతాది సర్వే నంబర్లు నమోదుగాక రైతుల ఎన్నో ఇబ్బందులు పడ్డారని తెలిపారు. మనభూమి వేరొకళ్ళు దున్నుకుంటుంటే ఎవరికి చెప్పినా ప్రయోజనం లేకుండా పోయిందని ఇబ్బందులు పెట్టే పరిస్థితి ఏర్పడిందని అలాంటి అలాంటి సమస్యలు పరిష్కరించాలని గత ప్రభుత్వం తెచ్చిన ధరణిని రద్దు చేసి భూ మాత చట్టం తెచ్చినట్లు తెలిపారు. ధరణి సమస్యలు పరిష్కరించాలని ఏ రెవెన్యూ అధికారి దగ్గరికి వెళ్లినా పరిష్కరించలేక అనేక ప్రజలు అవస్థలు పడ్డారని అలాంటి పరిస్థితులలో రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పిన విధంగా ధరణి రద్దు చేసి ప్రజలకు ఉపయోగపడే పారదర్శకమైన భూ భారతి చట్టం తీసుకొస్తామని ప్రకటించారని, ప్రకటించిన ప్రకారం శాసన సభ ఆమోదం ద్వారా ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు వివరించారు. కన్నతల్లి లాంటి భూమికి పట్టాలు లేక అనేక అవస్థలు పడుతున్నారని అలాంటి భూమిని ఈరోజు చుట్టుపక్కల రైతులతో విచారణ నిర్వహించి భూమి మోకాలో ఎవరు ఉన్నారని తెలుసుకొని ఆ భూమికి పట్టాలు చేసే అధికారం ప్రభుత్వం కల్పించినట్లు ఆయన తెలిపారు. ఒక రూపాయి లంచం లేకుండా ఎలాంటి అవినీతికి అవకాశం లేకుండా పారదర్శకంగా పట్టాలిచ్చే కార్యక్రమం భూభారతి చట్టం ద్వారా చేపడుతున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకుని పట్టా పాసు పుస్తకాలు తీసుకొని రైతు భరోసా, రైతు బీమా, బ్యాంకు రుణాలు పొందాలని ఆయన సూచించారు. విక్రయించుకోవటానికి అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి గ్రామ పాలన అధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహణకు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారాం గ్రామ సభలు జరుగుతాయని స్పష్టం చేశారు. జూన్ 3 నుంచి 20 తేది వరకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని అన్నారు. రెవెన్యూ అధికారులు షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాలకు వస్తారని భూ భారతి రెవెన్యూ సందస్సులలో సమస్యలపై ప్రజలు దరఖాస్తులు పూర్తి చేసి ఇవ్వాలని ఆయన సూచించారు. వచ్చిన దరఖాస్తులు ఆధారంగా పహాని, రెవెన్యూ మ్యాప్ లో పరిశీలిస్తారని ఆయన తెలిపారు. భూ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వారి యొక్క సమస్యలకు సంబంధించినటువంటి విజ్ఞాపనలు అందజేయాలన్నారు. విచారణ తదుపరి సమస్యలు పరిష్కారానికి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. 20 తేది వరకు అన్ని గ్రామాలలో సదస్సులు నిర్వహించి దరఖాస్తుల స్వీకరిస్తామని, వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్, సింగిల్ విండో అధ్యక్షులు కుమార్ యాదవ్, డిసిఎమ్మెస్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యువజన అవార్డు గ్రహీతను అభినంధిచిన గ్రంధాలయం సంస్థ చైర్మన్



హనుమకొండ, జూన్ 03 (తీన్మార్ న్యూస్): అభ్యుదయ సేవా సమితి అధ్యక్షుడు, జాతీయ యువజన అవార్డు గ్రహీత మండల పరశురాములు 200 పుస్తకాలు హనుమకొండ కేంద్ర గ్రంథాలయానికి విరాళంగా ఇచ్చారు అభ్యుదయ సేవా సమితి అధ్యక్షుడు మరియు భారత ప్రభుత్వం నుండి జాతీయ యువజన అవార్డును పొందిన మండల పరశురాములు గారు, హనుమకొండ జిల్లా గ్రంథాలయానికి వివిధ జాతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై ఉన్న 200 విలువైన పుస్తకాలను ఈ రోజు విరాళంగా అందజేశారు. ఈ పుస్తకాలను హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్ తన ఛాంబర్‌లో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు విరాళంగా ఇవ్వడం అంటే జ్ఞానాన్ని అందరితో పంచుకోవడమే. చదవడం వల్ల జ్ఞానం పెరుగుతుంది, ఉత్సాహం మరియు విశ్రాంతి లభిస్తుంది. సమాజ సమస్యలకే కాదు, వ్యక్తిగత సమస్యలకు కూడా పుస్తకాలు పరిష్కారాలను సూచిస్తాయి, అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సంభాషిస్తూ, పరశురాములు ఈ సేవా కార్యక్రమాన్ని ఆయన భరతవాక్యంగా అభినందించారు. అలాగే మరిన్ని దాతలు కూడా ఇలా పుస్తకాలు విరాళంగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్-3 గ్రంథపాలకులు పురుషోత్తం, కంప్యూటర్ ఆపరేటర్ రాజేష్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



ములుగు, జూన్ 03 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశానుసారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి పూలమాలవేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈరోజు ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామపంచాయతీలో గల ( అబ్బాయిగూడెం) గ్రామంలో తుడుం దెబ్బ నాయకులు అల్లెం నరసింహారావు గారు మరణించగా వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మంగపేట మండల PACS చైర్మన్ తోట రమేష్ జిల్లా నాయకులు తాటి కృష్ణయ్య మేడారం ట్రస్ట్ బోర్డు మాజీ డైరెక్టర్ చిలకమర్రి రాజేందర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోరేం సంతోష్ మాజీ ఉపసర్పంచ్ కోరేం వెంకటేశ్వర్లు మండల ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి ST సెల్ మండల ప్రధాన కార్యదర్శి కెక్కెం జగదీష్ దంతేనపల్లి నరేందర్ పాయం రమేష్ కోరేం మోహన్రావు మాజీ సర్పంచ్ కోరం నారాయణ మాజీ mptc అమిలి చంద్రం భూక్యరతన్ సింగ్ ముత్తేబోయిన నరసింహారావు గ్రామ కమిటీ అధ్యక్షులు ఎగ్గడి అర్జున్ పోదెం రాంబాబు నాలి సూర్యనారాయణ ముప్పారపు సందీప్ కల్తీ మధు తిమ్మంపేట గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ పూజారి సతీష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది.

# అమెరికాలో ఇబ్బంది పడితే చెప్పండి

- వారికి బీఆర్ఎస్ అండగా నిలుస్తుంది
- అవసరమైన పక్షంలో న్యాయసహాయం కూడా అందిస్తాం
- అమెరికా చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిందే
- మంచి మార్పు దిశగా విద్యార్థులు కృషి చేయాలి
- డాలస్ పర్యటనలో విద్యార్థులతో కేటీఆర్




**హైదరాబాద్, జూన్ 3:** అమెరికాలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడే భారతీయ విద్యార్థులకు అండగా నిలబడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నో ఆశలతో ఉన్నత విద్య కోసం వచ్చిన విద్యార్థులు, అవగాహన లేక ఏమైనా తప్పు చేస్తే వారికి అవసరమైన న్యాయసహాయం అందించేందుకు బీఆర్ఎస్ అమెరికా విభాగం తరపున ప్రయత్నం చేస్తామని తెలిపారు. అమెరికా వచ్చిన విద్యార్థులు ఏదైనా కారణంతో తిరిగి వస్తే అతనితోపాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురవుతుందన్నారు చెప్పారు. అందుకే విద్యార్థులకు అండగా నిలబడేందుకు నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. అయితే విద్యార్థులు కూడా అమెరికా చట్టాలను, అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని మసులుకోవాలని సూచించారు. స్థానిక చట్టాలతో పాటు ఇక్కడి పరిస్థితులను ప్రతీ ఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు. అమెరికాలోని డాలస్ పర్యటనలో ఉన్న కేటీఆర్.. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్‌లో చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. వర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా సమాజంలో, ప్రపంచంలో మంచి మార్పు తీసుకువచ్చే దిశగా ప్రయత్నం చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఆవిష్కరణలు వస్తున్నాయన్న కేటీఆర్, ఇన్నోవేషన్ రంగంలో ప్రపంచ దేశాలతో భారత్ పోటీపడి రాణించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాలోని ఉన్నత విద్యా సంస్థల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. రిస్కు తీసుకున్నప్పుడు మాత్రమే కలలు సాకారం అవుతాయి అనడానికి కేసీఆర్ జీవితమే సాక్ష్యమని చెప్పారు. అమెరికా పోవాలన్నా, చదువు కోవాలన్నా ఎన్నో వ్యయ ప్రయాసలకు గురయ్యే వాళ్లమన్న కేటీఆర్.. ప్రపంచం వేగంగా మారిపోయి ఇప్పుడు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. దాంతోపాటే అమెరికా విద్య కూడా అనేక మందికి అందుబాటులోకి వచ్చిందన్నారు. కేవలం ర్యాంకుల కోసమో, గ్రేడ్ల కోసమో కాకుండా జీవితంలో సాధించాల్సిన ప్రధాన లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. అక్కడ తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. దీనిలో భాగంగా డాలస్‌లో అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సందర్శించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా భారతీయులందరినీ గాంధీ సమాయత్తం చేశారన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విడిపించి స్వాతంత్య్రం తీసుకొచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా నేటికీ గాంధీని ప్రశంసిస్తూనే ఉంటారని చెప్పారు. అలాంటి విశ్వనాయకుడి విగ్రహాన్ని ఇంత పెద్ద ఎత్తున డాలస్‌లో నెలకొల్పడంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ప్రసాద్ తోటకూర, కార్యవర్గ సభ్యుల కృషిని కేటీఆర్ అభినందించారు. డా.ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ అమెరికాలో అతి పెద్దదైన గాంధీ స్మారకస్థలిని నిర్మించి 10 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ నిర్మాణం ప్రవాస భారతీయుల సమష్టి కృషి, ఐకమత్యానికి నిదర్శనమని చెప్పారు. అనంతరం కేటీఆర్‌ను బోర్డు సభ్యులు రావు కల్వాల, బీఎన్ రావు, తైయాబ్ కుండావాలా, మురళి వెన్నం, రాజేంద్ర వంకావాలా, అనంత్ మల్లవరపు, వినోద్ ఉప్పు, షబ్నం మాడ్గిల్‌తో కలిసి డా.ప్రసాద్ తోటకూర ఘనంగా సన్మానించారు. వందలాది ప్రవాస భారతీయులు హాజరయ్యారు.

# బనకచర్ల ప్రాజెక్ట్ మాకు సమ్మతంకాదు

**దీనిపై ఇప్పటికే కేంద్రానికి ఫిర్యాదు చేశాం**

**తెలంగాణ ప్రయోజనాలకు ఇది వ్యతిరేకం**

**నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



హైదరాబాద్, జూన్ 3: గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు ఇది భంగం కలిగిస్తుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించ కుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో జూన్ 2వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు- ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహాదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు.. ఏపీ అధికారులను ప్రశ్నించగా.. వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు- తెలుస్తుంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం రూ. 81 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై ఇప్పటికే బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కె. కవిత అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుందని ఆమె ఇటీవల మీడియాలో మాట్లాడుతూ గుర్తు చేశారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

# కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

**నిరసనగా నేడు జాగృతి మహాధర్నా**

**హైదరాబాద్, జూన్ 3 :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నోటీసులు ఇచ్చినందుకు నిరసనగా తెలంగాణ జాగృతి భారీ ధర్నాకు పిలుపునిచ్చింది. జూన్ 4న బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ మహాధర్నా ఇందిరా పార్క్ వద్ద జరగనుంది. ఈ ధర్నాను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వయంగా నేతృత్వం వహించనున్నారు. కేంద్ర సంస్థలు కేసీఆర్‌పై టార్గెట్ చేసినట్లు ఆరోపిస్తూ, ఇది రాజకీయ కుట్రగా అభివర్ణిస్తూ జాగృతి నిరసన కార్యక్రమాన్ని చేపట్టనుంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించి కేసీఆర్‌కు నోటీసులు రావడం, దానిపై తెలంగాణ భవనుల నుండి కార్యకర్తల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ మహాధర్నా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ మాజీ సీఎం ప్రతిష్టను దెబ్బతీయాలని జరుగుతున్న చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జాగృతి ఈ నిరసన చేపడుతోందని కవిత పేర్కొన్నారు. ఈ మహాధర్నాలో జాగృతి కార్యకర్తలు, తెలంగాణ సంస్కృతి సంఘాల ప్రతినిధులు, నాయకులు భారీగా పాల్గొనే అవకాశం ఉంది. అధికార సంస్థల నిర్ణయాలను ప్రశ్నించే స్థాయిలో ఇది కీలక కార్యక్రమంగా మారనుంది.

# వరంగల్‌లో కరోనా కలకలం



**వరంగల్, జూన్ 3 :** వరంగల్ జిల్లాలో కరోనా కలకలం సృష్టిస్తోంది. వరంగల్‌లో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆరుగురుకి కరోనా పాజిటివ్ వచ్చినట్లు తెలుస్తోంది. తీవ్రమైన దగ్గు, జ్వరం, జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగడంతో కరోనా నిర్ధారణ పరీక్ష చేయగా పాజిటివ్ వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో వరంగల్ ప్రజలు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని నెటిజన్లు కోరుతున్నారు. వరంగల్‌ను కంటైన్‌మెంట్ జోన్ ప్రకటిస్తే బాగుంటుందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా వైద్యాధికారులను వివరణ కోరగా ఇప్పటి వరకు నగరంలోగాని, ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఒక్క కరోనా కేసు కూడా నమోదు కాలేదని తేల్చిచెప్పేశారు. దేశవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్నప్పటికీ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కేసులు నమోదు కాలేదని అన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చిన వార్తలను నమ్మవద్దని, ఇలాంటి తప్పుడు వార్తలు ప్రచారం చేసిన సోషల్ మీడియా బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రామేశ్వరం ప్రయాణికులకు ప్రత్యేక రైలు



**హైదరాబాద్, జూన్ 3 :** తమిళనాడులో ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామేశ్వరం వెళ్లే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. చర్లపల్లి - రామనాథపురం మధ్య ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు- పేర్కొంది. చర్లపల్లి-రామనాథపురం (07695) రైలు ఈ నెల 11 నుంచి 25 వరకు ప్రతి బుధవారం రాకపోకలు సాగిస్తుందని చెప్పింది. అలాగే, రామనాథపురం నుంచి చర్లపల్లి (07696) రైలు ఈ నెల 13 నుంచి 27 వరకు ప్రతి శుక్రవారం రైలు అందుబాటులో ఉంటుందని పేర్కొంది. రైలు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, చెన్నై ఎగ్మోర్, చెంగల్పట్టు-, విల్లుపురం, చిదంబరం, సిర్కాజీ, మయిలదుతురై, తిరువూర్, తిరుతురైపూండి, అదిరంపట్టణం, పుదుకొట్టై అర్ణతాంగి, కారైకుడి, శివగంగ, మానమాదురై స్టేషన్లలో రైలు ఆగుతుందని పేర్కొంది. రైలులో ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉన్నాయని వివరించింది.

# రాగల రెండురోజులు తేలికపాటి వర్షాలు

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి**

**హైదరాబాద్, జూన్ 3:** తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో జనగామ, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, వికారాబాద్‌తో పాటు- పలు జిల్లాల్లో తేలికపాలి వర్షాలు కురిశాయి. అత్యధికంగా జనగామ జిల్లా వడ్లకొండలో 1.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

# మిస్ వరల్డ్ పోటీలపై దుష్ప్రచారం

**హరీష్ వ్యాఖ్యలను ఖండించిన మంత్రి జూపల్లి**




**హైదరాబాద్, జూన్ 3:** మిస్ వరల్డ్ పోటీలకు చాలా దేశాలతో పోటీపడి హైదరాబాద్ అవకాశం దక్కించుకుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. దీనిపై బిఆర్ఎస్ దుష్ప్రచారం చేయడం దారుణమని అన్నారు. ఈ పోటీలతో తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలు, హస్తకళల గొప్పతనం ప్రపంచానికి తెలిసిందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో జూపల్లి మాట్లాడారు. ఈ సందర్భంగా భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలపై మంత్రి స్పందించారు. భారాస చేసిన ప్రతి ఆరోపణపై బహిరంగ చర్చకు నేను సిద్ధం అని ప్రకటించారు. నిజాలు తెలుసుకోకుండా విమర్శలుచేయడం సరికాదన్నారు.. మిస్ వరల్డ్ పోటీల ఖర్చుపై హరీశ్‌రావు తప్పుడు ఆరోపణలు చేశారు. రూ.31కోట్ల ఖర్చులో 21 కోట్లు- స్పాన్సర్ల ద్వారానే వచ్చింది. మరో 12 కోట్ల ఆదాయంపై ఒప్పందాలు ఉన్నాయి. రూ.200 కోట్లు ఖర్చు చేసినట్లు హరీశ్‌రావు ఆరోపిస్తున్నారు. ఆ ఆరోపణలను ఆయన నిరూపిస్తారా? అని సవాల్ విసు-రుతున్నా. మిస్ వరల్డ్ కంటె-స్టెంట్లకు 30 తులాల బంగారం ఇచ్చారనేది అబద్ధం. 30 తులాలు కాదు.. 3 గ్రాములు కూడా ఇవ్వలేదని జూపల్లి అన్నారు.

# తెలంగాణ నేతన్నకు భరోసా పథకం

- రూ. 48.00 కోట్లు కేటాయింపు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, జూన్ 3:** నేత కార్మికుల సంక్షేమానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులోభాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన తెలంగాణ చేనేత అభయహస్తంలో భాగంగా తెలంగాణ నేతన్నకు భరోసా పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇందుకోసం బడ్జెట్ రూ. 48.00 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా జియో ట్యాగ్ చేయబడిన మగ్గాలపై పనిచేస్తున్న కార్మికులకు మరియు అనుబంధ కార్మికులకు వేతన ప్రోత్సాహకం కింద గరిష్టంగా సంవత్సరానికి నేత కార్మికులకు రూ. 18,000 , అనుబంధ కార్మికులకు రూ. 6,000 అందించడం జరుగుతుందన్నారు. దీంతో దాదాపు 40,000 మంది చేనేత మరియు అనుబంధ కార్మికులు లబ్ధి పొందుతారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలకు ప్రత్యేకంగా తయారుచేయబడిన యూనిక్ లోగోను జతచేయడం జరుగుతుందని, తద్వారా చేనేత ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలను మరియు నేత కార్మికుని వివరాలను వినియోగదారులు తెలుసుకోవచ్చు. దీంతో తెలంగాణ చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ పెరిగే అవకాశాలు ఏర్పడతాయని మంత్రిగారు తెలియజేశారు. ఈ పథకం నేత మరియు అనుబంధ కార్మికులందరికీ వర్తిస్తుంది. 18 సంవత్సరాలు నిండి జియో ట్యాగ్ చేయబడిన మరమగ్గాలపై పనిచేసే కార్మికులు మరియు ప్రీలూమ్, ప్రిపరేటరి పనులైన డైయింగ్, -టైయింగ్, డిజైనింగ్, వార్పింగ్, వైండింగ్, సైజింగ్ మొదలైన అనుబంధ పనులు చేసే కార్మికులు, చేనేత వృత్తి ద్వారా వారి వార్షిక ఆదాయంలో కనీసం 50 శాతం పొందుతున్నవారు అర్హులు. ఈ పథకం కింద జియో ట్యాగ్ చేయబడిన మగ్గాల ద్వారా వార్పులలో కనీసం 50 శాతం కంటే ఎక్కువ పూర్తి చేసిన నేత మరియు అనుబంధ కార్మికులకు నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలోకి వేతన ప్రోత్సాహకం కింద సంవత్సరానికి రెండు విడతలుగా ఏప్రిల్ నుండి సెప్టెంబర్ మరియు అక్టోబర్ నుండి మార్చి నేత



కార్మికునికి రూ. 9,000, అనుబంధ కార్మికునికి రూ. 3,000 జమ చేయడం జరుగుతుంది. అయితే మొదటి విడతలో 50 శాతం వార్పులు పూర్తి చేయని వారు, రెండో విడతలో పూర్తి చేసినట్లతే మొత్తం ప్రోత్సాహకం సంవత్సరాంతంలో చేనేత మరియు అనుబంధ కార్మికులకు అందించబడుతుందని మంత్రి తెలిపారు.



# వృథానీటి వినియోగం చేపట్టాల్సిందే!

అభివృద్ధి అంటే ఆర్థికాభివృద్ధి మాత్రమే అని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి జలవనరులు దోహదపడతాయి. వృథాగా పోతున్న నీటిని వాడుకోవాల్సిందే. బీళ్లకుమళ్లించాల్సిందే. అందుకు నదుల అనుసంధానం ముఖ్యం. ఎక్కడో ఒకచోట దీనికి అడుగు పడాలి. గోదావరి నదీ జలాలతో తెలుగు రాష్ట్రాలను సమగ్రంగా అభివృద్ధి చేయవచ్చు. అయితే ఇప్పటి వరకు కట్టిన ప్రాజెక్టులు ఏవీ గోదావరి జలాల వినియోగంలో పెద్దగా ఉపయోగపడడం లేదు. కాళేశ్వరం కేవలం ఎత్తిపోతలుకావడంతో దానివల్ల నీటిని నిల్వ చేయలేము. కేవలం పోలవరం మాత్రమే నీటిని నిల్వ చేయగలదు. విభజన చట్టంలో జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం హడావిడి చేసింది. పునరావాస పనులకు ప్రాధాన్యత ఇవ్వలేదు. నూతన ప్రభుత్వం వాస్తవాలను ప్రజలకు వివరించి, పునరావాసంతో సహా ప్రాజెక్టును పూర్తి చేయాలి. గోదావరి నదీ జలాలను కృష్ణానదికి తరలింపుపై నిపుణులతో, అఖిలపక్షాలతో చర్చించిన తరువాత నిర్ణయాలు చేయాలి. బనకచర్లపై అనుమానాలు తొలగించాలి. కేంద్రానికి నివేదిక సమర్పించిన ఎపి ప్రభుత్వం తెలంగాణతో చర్చించి అనుమానాలు నివృత్తిచేసుకోవాలి. నీటిని ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు చర్చించాలి. ఇకపోతే ఉత్తరాంధ్రాలో వంశధార, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టులను పూర్తి చేయాలి. ప్రకాశం జిల్లాకు ప్రాణప్రదమైన వెలిగొండ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. కానీ ఆ దిశగా కార్యాచరణ సాగలేదు. 1956లో ఏర్పడిన ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధిని హైదరాబాద్ చుట్టూ కేంద్రీకృతం చేశారు. ప్రభుత్వరంగంలో భారీ పరిశ్రమలు, ఫార్మాస్యూటికల్ కంపెనీలు, ఐ.టి పరిశ్రమలు, కేంద్ర కార్యాలయాలన్నీ హైదరాబాదు లోనే అభివృద్ధి చేశారు. రాష్ట్ర విభజన తరువాత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాజధాని అమరావతి పేరుతో కేంద్రీకరణకు పూనుకున్నది. రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాల భూసమీకరణ, నవ నగరాల నిర్మాణ ఆలోచనలు, సింగ్‌పూర్ కంపెనీలతో స్టార్టప్ ఒప్పందం, స్విస్ ఛాలెంజ్ పద్ధతి, ప్రైవేటు సంస్థలకు భూముల కేటాయింపు మొదలైన చర్యలన్నీ చేపట్టింది. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాయలసీమలో కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా ప్రకటించి, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని విభజన చట్టంపేర్కొన్నది. ఇతర జిల్లాలలో కూడా అనేక ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. ప్రకాశం, గుంటూరు జిల్లాలో పల్నాడు ప్రాంతం, తూర్పు గోదావరి జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం, పశ్చిమ గోదావరి జిల్లాలో గిరిజన ప్రాంతం, కృష్ణా జిల్లాలో ఎ. కొండూరు, గంపల గూడెం వంటి ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. విభజన చట్టంలో చెప్పిన విధంగా కడప ఉక్కు కర్మాగారం, దుగ్గరాజపట్నం/రామాయపట్నం ఓడరేవు ప్రభుత్వ రంగంలో నిర్మాణం జరగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. నీటి వనరుల ఆధారంగా వ్యవసాయం, వెనుకబాటు తనం ఆధారంగా పరిశ్రమలు స్థాపించి నప్పుడే సమగ్ర అభివృద్ధి జరుగుతుంది. అందుకు చంద్రబాబు ప్రభుత్వం కంకణం కట్టుకోవాలి. ఇకపోతే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత మళ్లీ రాజధాని అమరావతికి ప్రాణప్రతిష్ట జరగడంతో పాటు..టెండర్లు ఖరారు కావడంతో పనులు వేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. రాజధాని అన్నది రాష్ట్రానికి, దేశానికి వెన్నముక లాంటిది. అదే లేకుంటే ఏం జరిగిందో గత ఐదేళ్ల జగన్ పాలనలో చూశాం. రాజధాని నిర్మిణం పూర్తయివుంటే ఆర్థిక లావాదేవీలు సాగుతాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగు తాయి. ఇవేవీ పట్టని జగన్ ఐదేల్ల పాటు రాజధాని పేరుతో డ్రామాలు ఆడారు. రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం దాటింది.రెండు రాష్ట్రాల్లో పనితీరులో భేదం స్పష్టంగా కనిపిస్తోంది. ఉమ్మడి రాజధానికి కాలం చెల్లడంతో ఎపికి అమరావతిని చంద్రబాబు ప్రతిపాదించారు.ఆయన ఏది చూసినా ముందుచూపుతో చేస్తారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా చేస్తారు. అందుకు హైదరాబాద్‌లో ఐటి విస్తరణకు వేసిన పునాది చూడవచ్చు. ఇవాళ హైదరాబాద్ ఇంతగా అభివృద్ధిలో దూసుకుపోవడానికి చంద్రబాబు వేసిన తొలి అడుగే అని చెప్పక తప్పదు. ఐదేళ్ల జగన్ పాలనలో రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయింది. ఉమ్మడి ఎపితో పోలిస్తే తెలంగాణలో కొన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కళ్లకు కట్టాయి. ఉమ్మడి హైదరాబాద్‌లో పదేళ్లు ఉండే వీలున్నా..అమరావతి కోసం ఆనాటి సిఎం చంద్రబాబు మకాం మార్చారు. అమరావతి కోసం నానా కష్టాలు పడ్డారు. అద్భుత నగరంగా.. హైదరాబాద్‌ను తలదన్నేలా నిర్మించాలన్న సంకల్పాన్ని ప్రకటించారు. కానీ ఆయన కలలు కల్లలు అయ్యాయి. అధికారం కోల్పోవడంతో అమరావతని కాలదన్నారు. హైదరాబాద్ లో జరిగిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మరో విశ్వనగరం నిర్మించాలన్న చంద్రబాబు కలలు సాకారం కాలేదు. ఇప్పుడు తిరిగి కూటమి అధికారంలోకి రావడంతో రానున్న మూడేళ్ల కాలంలో అమరావతి పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. అమరావతితో పాటు, పోలవరం పూర్తి చేస్తే ఎపికి మహర్దశ పట్టనుంది. ఇదే సందర్భంలో గత జగన్ ప్రభుత్వంలో కాకుండా..అభివృద్ధి పేరుతో డబ్బుల పందేరానికి ఇక చెల్లుచీటి పలకాలి. లేకుంటే ఖజానా గుల్ల కాగలదు. ఎపిలో దశాబ్ద కాలంగా రాజధాని లేకుండా నెట్టుకు వచ్చారు.. రాజధాని ఏదంటే చెప్పలేని దైన్యంలో ప్రజలు ఉన్నారు. అమరావతి ఆగిపోయింది. పోలవరం నిలిచి పోయింది. భోగాపురం వరుసగా శంకుస్థాపనలకే పరిమితం అయ్యింది. ఈ క్రమంలో మళ్లీ అన్నీ పనులు వేగంగా పుంజుకుంటున్నాయి. రానున్న ఐదేళ్లలో ఎపి రూపురేఖలు మారుతాయనడంల సందేహం లేదు. మచిలీపట్టణం తదితర పోర్టులకు కూడా ఇప్పుడే అడుగులు పడ్డాయి. పదేళ్లలో ఎక్కడా గుర్తించదగ్గ అభివృద్ధి కానరాలేదు. ఓ రకంగా తెలంగాణతో పోలిస్తే అన్నింటా వెనకబాటే కనిపిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తాయి. తెలంగాణలో 24 గంటల కరెంట్ అందుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సిఎం రేవంత్ కూడా అభివృద్ధిపై స్పష్టమైన విజన్‌తో ముందుకు సాగుతున్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉండగా చేపట్టిన అమరావతిలో అసలు నిర్మాణాలు జరగలేదని, డబ్బు వృథా చేశారని అన్న వాదనలను తరవాత వచ్చిన జగన్ ప్రభుత్వం ముమ్మరం చేసింది. అలాగే విశాఖకు రాజధాని తరలింపు ప్రక్రియను ముమ్మరం చేసింది. మూడు రాజధానులంటూ కనీసం ఒక్క రాజధానిని కూడా ప్రకటించలేక పోయారు. దీనికితోడు రైతులు ఆందోళనలు కొనసాగుతున్నా పట్టించుకోలేదు. భూములిచ్చిన రైతులు మోసపోయారు. ఆ భూముల్లో పేదలకు పట్టాలు ఇవ్వడంతో ఇప్పుడు రైతులు పరిస్థితి కక్కలేక మింగలేక అన్న చందంగా మారింది. తమ భూములను తమకిమ్మని అడిగే ధైర్యం కూడా లేకుండా పోయింది. నవ్యాంధ్ర మొదటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎన్నికైన తర్వాత రాజధాని అమరావతి నిర్మాణం కోసం రైతుల నుండి వేలఎకరాలు సమీకరించారు. నిర్మాణాలు చేపట్టినా, పూర్తి చేయడంలో తీవ్ర అలసత్వం చూపించారు. దీంతో ఎక్కడి వక్కడే ఆగిపోయాయి. ఈలోపు జగన్ ముఖ్యమంత్రి అయ్యారు. అమరావతిని పక్కన పడేశారు. కేవలం డైరెక్ట్ మనీ ట్రాన్స్‌ఫర్ అన్నదే అబివృద్ధి అన్నచందంగా సాగింది.

# భారత్‌తో సంబంధాలు పునరుద్ధరించాలి

## వేర్పాటువాదులకు మద్దతు ఇవ్వరాదు

## కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్



న్యూఢిల్లీ, జూన్ 3: గతంలో ట్రుడో ప్రభుత్వ హయంలో భారత్‌తో సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో వాటిని చక్కదిద్దుకునే ప్రయత్నాలు కనిపిస్తున్నాయి. భారత్‌ను టార్గెట్ చేస్తున్న వేర్పాటువాద శక్తులతో సంబంధాలు తెంచుకోవాలని కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్ ఆ దేశంలోని రాజకీయ పార్టీలకు సూచించారు. భారత్‌ను విభజించాలని చూసే అరాచక శక్తులకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని రాజకీయ పార్టీలకు సూచించారు. కెనడాలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ.. ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనుకునే ఏ పార్టీ అయినా భారత్‌తో సమస్యలు సృష్టించిన వేర్పాటువాదులతో సంబంధాలు తెంచుకోకపోతే న్యూఢిల్లీతో.. కెనడా ఎప్పటికీ స్నేహపూర్వక మైన, బలమైన సంబంధాలను కొనసాగించలేదన్నారు. వేర్పాటువాదులతో సంబంధాలు తెంచుకోవడానికి ఇప్పటివరకు వివిధ రాజకీయ పార్టీలు ఎందుకు ఆలస్యం చేశాయో తనకు తెలియదని హార్పర్ అన్నారు. తన పదవీకాలంలో ఇటువంటి విషయాలకు దూరంగా ఉన్నామని.. ప్రస్తుత రాజకీయ పార్టీలు కూడా అదే విధానాన్ని పాటిస్తాయని తాను భావిస్తున్నానని తెలిపారు. ఎన్నోఏళ్లుగా కెనడాకు మిత్ర దేశంగా ఉన్న భారత్‌తో తిరిగి బలమైన సంబంధాలు ఏర్పరుచుకోవాలంటే ఇప్పటివరకు కెనడాకు, భారత్‌కు ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని, జిహాదీలు, యాంటీ-సెమిట్‌లు, ఖలిస్థానీలు వంటి విభజన సమూహాలను ప్రోత్సహించడం ఆపాలన్నారు. ఇవి మాత్రమే ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యలకు పరిష్కారమని పేర్కొన్నారు. కన్జర్వేటివ్ పార్టీ నాయకుడు హార్పర్ 2006 నుంచి 2015 వరకు కెనడా ప్రధానమంత్రిగా ఉన్నారు. 1985 జూన్ 23న ఖలిస్థానీ ఉగ్రవాదులు ఎయిర్ ఇండియా విమానం కనిష్కపై బాంబు దాడి చేసిన ఘటనపై ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటుచేశారు. రి-టైర్డ్ జస్టిస్ జాన్ మేజర్ నేతృత్వంలోని ఆ కమిషన్ జులై 16, 2010న తన నివేదికను సమర్పించింది. ఈ దాడికి దారితీసిన వైఫల్యాలకు తమ ప్రభుత్వం తరఫున అప్పట్లోనే భారత్‌కు క్షమాపణలు తెలిపారు. దశాబ్దాలతరబడి మిత్ర దేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య గత కొంతకాలంగా సంబంధాలు దెబ్బతిన్నాయి. ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందంటూ ఆయన ఆరోపించడంతో.. భారత్, కెనడాల మధ్య ఉద్రిక్తతలు చెలరేగాయి. అనంతరం కెనడా ఎన్నికల్లో జోక్యం చేసుకోవడానికి భారత్ యత్నిస్తోందంటూ కెనడియన్ సెక్యూరిటీ- ఇంటెలిజెన్స్ సర్వీసు డిప్యూటీ డైరెక్టర్ సంచలన ప్రకటన చేశారు. దీంతో ఇరుదేశాల మధ్య దూరం మరింత పెరిగింది. కెనడా ప్రధానిగా ఉన్న మార్క్ కార్నీ ఎన్నికయిన తర్వాత ఆయన మాట్లాడుతూ.. భారత్‌తో సంబంధాలు పునరుద్ధరించుకోవడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పుడు మాజీ ప్రధాని వ్యాఖ్యలు కూడా తోడవ్వంతో సంబంధాల పునరుద్ధరణలో అడుగు పడ్డట్లుగానే భావిస్తున్నారు.

# యువజంట హనీమూన్ విషాదం

## వధువు ఆచూకీ మిస్టరీ..

## వరుడి మృతదేహం లభ్యం

## ఘటనపై సిబిఐ విచారణకు డిమాండ్



**న్యూఢిల్లీ, జూన 3:** గత నెల 20న హనీమూన్ కోసం మేఘాలయ వెళ్లిన ఓ జంట అదృశ్యమైన ఘటనలో విషాదం నెలకొంది. జంటలో కొత్త పెళ్లి కొడుకు మృతదేహం కుళ్లిన స్థితిలో కనుగొన్నారు. అతడి చేతిపై ఉన్న టాటూతో గుర్తించారు. ఈ ఘటనపై సిబిఐ విచారణకు క టుఉంబ సభ్యులు డిమాండ్ చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన ఈ కొత్త జంట అదృశ్యమైన 11 రోజుల తర్వాత భర్త రాజా రఘువంశీ(29) మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అతడి భార్య సోనమ్ ఆచూకీ కోసం గాలిస్తున్నారు. మే 23న సోహ్రా చిరపుంజిలోని ఈస్ట్ కాశీ హిల్స్ జిల్లాలో ఈ జంట అదృశ్యమైన ఘటన కలకలం రేపిన విషయం తెలిసిందే. నోంగ్రియాట్ గ్రామంలోని ఓ అతిథిగృహం నుంచి బయటకు వెళ్లిన కొద్ది గంటల్లోనే వీరు అదృశ్యమైనట్లు అధికారులు తెలిపారు. అయితే, సోహ్రాలోని ఓ జలపాతం సమీపంలో లోతైన లోయలో సోమవారం రఘువంశీ మృతదేహాన్ని గుర్తించినట్లు వెల్లడించారు. నోంగ్రియాట్ గ్రామం నుంచి 20కి.మీల దూరంలో అతడి మృతదేహాన్ని గుర్తించి హత్య కేసుగా కేసు నమోదు చేసినట్లు- పోలీసులు తెలిపారు. దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌పోర్టు వ్యాపారి రాజా రఘువంశీ మృతిపై అతడి సోదరుడు సచిన్ రఘువంశీ ఇండోర్‌లో స్పందించాడు. నా సోదరుడి హత్య కేసు మిస్టరీని ఛేదించేందుకు సీబీఐతో దర్యాప్తు చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. నా సోదరుడిని కోల్పోయా.. కానీ, నా మరదలు సోనమ్‌ని పోగొట్టుకోనేం దుకు సిద్ధంగా లేము. ఆమె ఎక్కడ ఉందో ప్రభుత్వం గుర్తించాలి. సెర్చ్ ఆపరేషన్‌లో సైన్యం సహాయం తీసుకోవాలని నేను మొదటి నుంచీ డిమాండ్ చేస్తున్నా. నా సోదరుడి మృతదేహం కుళ్లిన స్థితిలో ఉండటంతో గుర్తించడం కష్టమైంది. కానీ, అతడి పేరును 'రాజా' అని చేతిపై టాటూ వేయించుకున్నాడు. మేఘాలయలో భారీ వర్షాలు కురుస్తుండటంతో నా వాటర్ ప్రూఫ్ స్మార్ట్‌వాచ్ పెట్టుకొని వెళ్లాడు. ఆ వాచ్ చేతికి ఉండటంతో అతడేనని గుర్తించడం సులువైందని చెప్పుకొచ్చాడు. నా సోదరుడి హత్య, అతడి భార్య అదృశ్యం కేసులో మేఘాలయలోని స్థానిక హోటల్- రెస్టరంట్ సిబ్బంది, గైడ్‌లు, ద్విచక్రవాహనాలు అద్దెకు ఇచ్చే వ్యక్తులపై అనుమానం ఉంది. వారిని పోలీసులు గట్టిగా విచారించాలని కోరారు. రాజా రఘువంశీ కుటుంబం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరగ్గా.. 20న హనీమూన్ కోసం ఈ నవ దంపతులు మేఘాలయకు వెళ్లారు. అయితే, ఈ జంట మే 22న ఓ ద్విచక్రవాహనాన్ని అద్దెకు తీసుకొని మౌలాకియాత్ అనే గ్రామానికి చేరుకున్నట్లు- మేఘాలయ అధికారులు తెలిపారు. ద్విచక్రవాహనాన్ని అక్కడ పార్క్ చేసి అక్కడే ఉన్న ప్రసిద్ధిగాంచిన 'లివింగ్ రూట్ వంతెన'ను చూసేందుకు వెళ్లారని తెలిపారు. రాత్రి అక్కడ బస చేసి.. మర్నాడు ఉదయం బయటకు వెళ్లారని వివరించారు. ఈ జంట ప్రయాణించిన ద్విచక్రవాహనాన్ని మే 24న షిల్లాంగ్ - సోహ్రా రోడ్డులో ఓ కేఫ్ వద్ద గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం గ్రామస్థుల సహకారంతో గాలింపు చర్యలు కొనసాగించినట్లు చెప్పారు.

# నటుడు కమలహాసన్‌పై హైకోర్టు ఆగ్రహం

## చరిత్రకారులు అనుకుంటున్నారా?

## ప్రజల మనోభావాలు దెబ్బతీసే హక్కు మీకెక్కడిది

## క్షమాపణలు చెప్పలేని వారు.. చిత్రం ఆపొద్దని అగడమేంటి?


**బెంగళూరు, జూన్ 3:** క్షమాపణలు చెబితే సమస్య సమసిపోయే దానికి ఎందుకీ పట్టుదల అంటూ నటుడు కమలహాసన్‌పై కర్నాటక హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షమాపణలు చెప్పనప్పుడు వ్యాఖ్యలు ఎందుకు చేయాలని కూడా ప్రశ్నించింది. ఇలాంటి వ్యాఖ్యలు చేయడానికి మీరేమైనా చరిత్రకారులా అని నిలదీసింది. 'థగ్ లైఫ్' విడుదలను నిషేధించాలని కోరుతూ కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కేఎఫ్‌సీసీ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, మంగళవారం దీన్ని విచారించిన హైకోర్టు కమల్ హాసన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎంత పెద్ద నటుడైనప్పటికీ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఆయనకు లేదని హెచ్చరించింది. ఈ అంశంపై తీవ్రంగా స్పందించింది. అతడి వ్యాఖ్యలకు ఆధారాలను అడిగింది. 'ఒక్క క్షమాపణ చెబితే అన్నీ పరిష్కారమయ్యేవని' వ్యాఖ్యానించింది. మీరు కమల్‌హాసన్ కావచ్చు లేదా మరెవరైనా కావచ్చు. ప్రజల మనోభావాలను దెబ్బతీయలేరు. ఒక ప్రజాప్రతినిధిగా అలాంటి ప్రకటన చేయకూడదు. మీ కామెంట్స్ వల్ల అశాంతి ఏర్పడింది. కన్నడ ప్రజలు మిమ్మల్ని క్షమాపణలు మాత్రమే అడిగారు. మీరు ఏ ప్రాతిపదికన ఆ ప్రకటన చేశారు? మీరు ఏమైనా చరిత్రకారులా? లేక భాషావేత్తనా? ఎందుకు అలాంటి వ్యాఖ్యలు చేశారని కమల్‌హాసన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. క్షమాపణ చెప్పే ఉద్దేశం లేకపోతే, కర్ణాటకలో సినిమా విడుదల ఎందుకని ప్రశ్నించింది. క్షమాపణ చెప్పని పక్షంలో కర్ణాటకలో సినిమాను ఎందుకు ప్రదర్శించాలనుకుంటున్నారు? వదిలేసేయండి. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ హద్దులు దాటి, ప్రజల మనోభావాలను దెబ్బతీయకూడదు కదా. మీరు క్షమాపణ చెబితే ఏ సమస్యా ఉండదు. మీ సినిమాను ప్రదర్శించటం ద్వారా కర్ణాటక నుంచి కూడా మీరు రూ.కోట్లలో ఆదాయాన్ని పొందవచ్చని కోర్టు పేర్కొంది. కమల్‌హాసన్ ఉద్దేశ పూర్వకంగా ఆ వ్యాఖ్యలు చేయలేదని ఆయన తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకురాగా, 'పరిస్థితుల కారణంగా బాధితుడయ్యే వ్యక్తికీ, వాటిని సృష్టించే వ్యక్తికీ మధ్య చాలా తేడా ఉంది. ఇప్పటికే కమల్‌హాసన్ బాహాటంగా తన అభిప్రాయాన్ని ప్రకటించారు. దాన్ని మీరు ఇప్పుడు కప్పిపుచ్చలేరు. మిగిలింది క్షమాపణలు చెప్పడమే' అని కోర్టు వ్యాఖ్యానించగా, కమల్‌హాసన్ పరిస్థితిని చక్కబరిచేందుకే ప్రయత్నించినా, అది పక్కదారి పట్టిందని ఆయన తరఫు న్యాయవాది అన్నారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ 'కావచ్చు. కానీ, కారణం ఎవరు? మీరే పరిస్థితి చేయిదాటిపోయేలా చేశారు. ఇప్పుడు మీ సినిమాను రక్షించాలని కోరుతున్నారని కోర్టు వ్యాఖ్యానించింది. ఇటీవల జరిగిన 'థగ్ లైఫ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తమిళం నుంచి కన్నడ పుట్టిందంటూ కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి కారణమయ్యాయి. దీంతో ఆయన వ్యాఖ్యలపై అధికార, విపక్ష పార్టీలతో పాటు- కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కూడా తీవ్రంగా స్పందించాయి. ఈ క్రమంలోనే 'థగ్‌లైఫ్'ని కర్ణాటకలో నిషేధించాలని కోరుతూ కేఫ్‌సీసీ హైకోర్టును ఆశ్రయించింది.

# బుగ్గమఠం భూములపై ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ,జూన్ 3 :** బుగ్గమఠం భూముల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. బుగ్గమఠం భూముల అంశంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజరు కరోల్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం నోటీ-సులు జారీ చేసింది. వారం రోజుల్లోగా పెద్దిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వం ఇచ్చిన కౌంటర్ పై వారం రోజుల్లోగా పిటిషనర్ రిజయిండర్ దాఖలు చేయాలని ధర్మాసనం గడువు ఇచ్చింది. అప్పటివరకు భూములపై యథాతథ స్థితి కొనసాగించాలని సుప్రీం ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

# లష్కరే ముసుగుకు చైనా రక్షణ

## అఖిలపక్ష దౌత్య బృందం సభ్యుడు శశిథరూర్



**న్యూఢిల్లీ, జూన్ 3:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి వెనుక ఉన్న లష్కరే తొయిబా ముసుగు సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను చైనా కాపాడుతోందని అఖిలపక్ష దౌత్య బృందం సభ్యుడు శశిథరూర్ మండిపడ్డారు. పాకిస్థాన్ ప్రభుత్వం చైనా అండతో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి లోనూ, ప్రెస్‌నోట్‌లోను టీఆర్ఎఫ్ పేరును తప్పించిందని అన్నారు. బ్రెజిల్ దౌత్యవేత్త, బ్రెజిల్ అధ్యక్షుడు ప్రధాన సలహాదారులు సెల్సో అమోరిమ్‌తో జరిపిన సమావేశంలో థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. యూఎన్ ఆంక్షల కమిటీ-కి టీ-ఆర్ఎఫ్‌కు సంబంధించిన సాక్ష్యాలను పలుమార్లు సమర్పించామని, ప్రతి సందర్భంలోనూ తన మిత్రదేశం పాకిస్థాన్‌కు అండగా నిలుస్తూ టీ-ఆర్ఎఫ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అడ్డుకుంటోందని శశిథరూర్ వివరించారు. లష్కరే తొయిబా ఏర్పాటు- చేసిన టీఆర్ఎఫ్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన మరుసటి రోజే దాడికి తామే బాధ్యులమని ప్రకటించిందని, అయితే ఇందువల్ల తలెత్తే పరిణామాల గుర్తించి పాక్‌లోని సోషల్ మీడియా హ్యాండిలర్స్ దానిని డిలీట్ చేశారని చెప్పారు. యూఎన్ఎస్‌సీ ప్రెస్‌మీట్‌లోనూ టీ-ఆర్ఎఫ్ ప్రస్తావన చేర్చాలని ఇండియా పదేపదే కోరినప్పటికీ పాకిస్థాన్ ప్రభుత్వం చైనాలోని తమ మిత్రుల అండతో ఆ పేరును తప్పించిందని, కనీసం దాని ప్రస్తావన కూడా లేదని వివరించారు. ఈ పద్ధతి మారాలంటే భద్రతా మండలిలో భారత్, బ్రెజిల్ ఉండాలన్నారు.



# ఐపీఎల్ 2025 విజేత ఆర్సీబీ..

## నెరవేరిన కోహ్లీ చిరకాల కల.. పంజాబ్ కొంపముంచిన యువ బ్యాటర్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఐపీఎల్ 2025 టైటిల్‌ను గెలుచుకుంది. ఫైనల్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి, ఆర్సీబీ తొలిసారిగా ఐపీఎల్ విజేతగా నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 190 పరుగులు చేయగా, పంజాబ్ కింగ్స్ 184 పరుగులకే పరిమితమైంది. గతంలో మూడుసార్లు ఫైనల్‌కు చేరినా కప్పు గెలవలేకపోయిన ఆర్సీబీ ఈసారి మాత్రం సమిష్టిగా రాణించి విజయం సాధించింది.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సాధించింది. 18 ఏళ్లుగా కొనసాగుతున్న నిరీక్షణకు తెరదించింది. గత మూడు పర్యాయాలు ఐపీఎల్ టైటిల్‌ను తృటిలో చేజార్చుకున్న ఆర్సీబీ.. ఈసారి మాత్రం పట్టువదల్లేదు. సమష్టి ప్రదర్శనతో తొలిసారి ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడింది. ఆర్సీబీకి కప్పు లేదనే విమర్శకులకు చెక్ పెట్టింది. ఆర్సీబీకి కప్పు సాధించలేదు.. అని అపవాదును శాశ్వతంగా తొలగించుకుంది. ఈసాలా కప్ నమదే.. నినాదాన్ని నిజం చేసింది. ఈసాలా కప్ నమ్దూ అని ఫ్యాన్స్‌కు గర్వంగా చెప్పింది.

ఐపీఎల్ 2025 ఫైనల్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ.. 190/9 రన్స్ స్కోరు చేసింది. ఫిల్ సాల్ట్ (16), విరాట్ కోహ్లీ (35 బంతుల్లో 43 రన్స్), మయాంక్ అగర్వాల్ (18 బంతుల్లో 24 రన్స్), రజత్ పాటీదార్ (16 బంతుల్లో 26 రన్స్), లియామ్ లివింగ్ స్టోన్ (15 బంతుల్లో 25 రన్స్), జితేశ్ శర్మ (10 బంతుల్లో 24 రన్స్), రొమారియో షెఫర్డ్ (9 బంతుల్లో 17 రన్స్) తలా ఓ చేయి వేశారు. అనంతరం పంజాబ్ కింగ్స్‌ను 7 వికెట్లకు 184 పరుగులకే కట్టడి





చేసింది. ఓ దశలో ఈసారి కూడా నిరాశ తప్పదేమో అనుకున్న దశ నుంచి టైటిల్‌ను ఒడిసిపట్టింది. సమష్టి ప్రదర్శనతో తొలి ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడింది.

ఛేజింగ్‌లో పంజాబ్ కింగ్స్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయినా.. శశాంక్ సింగ్ (61లిబీ 30 బంతుల్లో) ఒంటరి పోరాటం చేశాడు. చివరికి అతడు కూడా జట్టును కాపాడలేకపోయాడు. పంజాబ్ కింగ్స్ బ్యాటర్లలో జోష్ ఇంగ్లిస్ 39 పరుగులు (23 బంతుల్లో, 1 ఫోర్, 4 సిక్స్‌లు), ప్రభ్‌సిమ్రన్ సింగ్ 26 పరుగులు, ప్రియాంశ్ ఆర్య 24, నేహాల్ వధేరా 15 పరుగులు చేశారు. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ 2, కృనాల్ పాండ్యా 2 వికెట్లు పడగొట్టగా.. హేజిల్‌వుడ్, రొమారియో షెఫర్డ్, యశ్ దయాల్ తలో వికెట్ తీశారు.

కాగా ఐపీఎల్ 2025కి ముందు ఆర్సీబీ మూడు సార్లు ఫైనల్ చేరింది. 2009, 2011, 2016లో తుది పోరుకు అర్హత సాధించింది. కానీ దక్కన్ ఛార్జర్స్, చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో పరాజయం పాలై రన్నరప్‌గా నిలిచింది. 9 ఏళ్ల తర్వాత మళ్లీ ఫైనల్ చేరిన ఆర్సీబీ.. ఎట్టకేలకు అనుకున్నది సాధించింది. అటు 11 ఏళ్ల తర్వాత ఐపీఎల్ ఫైనల్‌కు చేరిన పంజాబ్ కింగ్స్‌కు నిరాశే మిగిలింది. టోర్నీ ఆద్యంతం అద్భుత ప్రదర్శన చేసిన ఆ జట్టు.. ఫైనల్‌లో మాత్రం ఓడిపోయింది. ఈ నేపథ్యంలో తాజా విజయం ఆర్సీబీ అభిమానులను ఉర్రూతలూగిస్తోంది. మ్యాచ్ గెలిచిన అనంతరం విరాట్ కోహ్లీ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు.

**కోహ్లీ ఆనంద బాష్పాలు**

మరోవైపు మ్యాచ్ అనంతరం మోకాళ్లపై కూర్చుండిపోయారు విరాట్ కోహ్లీ. ఆనందంతో కోహ్లీ కళ్లల్లో నీళ్లు తిరిగాయి. ఆ తర్వాత తన భార్య అనుష్క శర్మను హగ్ చేసుకుని సంబరాలు చేసుకున్నాడు. అనంతరం మాట్లాడుతూ ఈ విజయం జట్టుతోపాటు అభిమానులకు ప్రత్యేమన్నాడు కోహ్లీ. కుర్రాడిగా, కీలకదశలో, అనుభవజ్ఞుడిగా జట్టుతోపాటు నడిచానని, ప్రతి సీజన్‌లో గెలుపు కోసం ప్రయత్నించామన్నాడు కోహ్లీ.



## ఫైనల్ గెలిచిన తర్వాత కోహ్లీ భావోద్వేగం...

### అనుష్కను చిన్న పిల్లవాడిలా కౌగిలించుకున్నాడు

న్యూఢిల్లీ: ఐపీఎల్ 2025 ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చారిత్రాత్మక విజయం సాధించింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్‌ను 6 పరుగుల తేడాతో ఓడించి తొలిసారి టైటిల్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఈ విజయం ఆర్సీబీ అభిమానులకు మరిచిపోలేని క్షణాలు అందించగా, జట్టు సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లీ పూర్తిగా భావోద్వేగానికి లోనయ్యాడు. మ్యాచ్ ముగిసిన వెంటనే కోహ్లీ తన భార్య అనుష్క శర్మను కౌగిలించుకున్నాడు. చిన్నపిల్లవాడిలా ఆమెను అతికట్టుగా కౌగిలించుకుంటూ కన్నీళ్లకు లోనయ్యాడు. అనుష్క కూడా అతన్ని అభినందిస్తూ ఆ క్షణాన్ని సంతృప్తిగా ఆస్వాదించింది. 18 సంవత్సరాలుగా ఆర్సీబీ జట్టులో ఉన్న విరాట్‌కు ఈ టైటిల్ గెలుపు ఎంతో గర్వకారణంగా మారింది. కోహ్లీ ఇప్పటివరకు అండర్%–%19 ప్రపంచకప్, సీనియర్ వరల్డ్‌కప్, ఛాంపియన్స్ ట్రోఫీ వంటి అనేక టోర్నీలు గెలిచాడు. అయినా ఐపీఎల్ ట్రోఫీ మాత్రం ఇప్పటివరకు అందుబాటులోకి రాలేదు. ఈసారి ఆ కలను సాకారం చేసుకోవడం అతనికి గొప్ప విజయంగా నిలిచింది.

## ఐపీఎల్ హిస్టరీలో నయా రికార్డ్..

### ధావన్ చరిత్రను చెరిపేసిన కింగ్ కోహ్లీ.. తొలి ఆటగాడిగా..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 ఫైనల్ మ్యాచ్ క్రికెట్ చరిత్రలో ఒక నూతన అధ్యాయాన్ని లిఖించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (RCB) వర్సెస్ పంజాబ్ కింగ్స్ (PBKS) జట్ల మధ్య హోరాహోరీ పోరు జరుగుతోంది. ఈ క్రమంలో ఆర్‌సీబీ స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఒక అద్భుతమైన మైలురాయిని అందుకున్నాడు. ఈ మ్యాచ్ ద్వారా, ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ఫోర్లు కొట్టిన ఆటగాడిగా శిఖర్ ధావన్ పేరిట ఉన్న రికార్డును కోహ్లీ బద్దలు కొట్టాడు. ఈ ఫైనల్ మ్యాచ్‌లో తనదైన శైలిలో ఆడుతూ, 769వ బౌండరీని బాది ఈ ఘనతను సాధించాడు.

ఐపీఎల్ ఆరంభం నుంచి నిలకడైన ప్రదర్శనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న విరాట్ కోహ్లీ, ఈ లీగ్‌లో ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. తాజాగా, అత్యధిక ఫోర్ల రికార్డు కూడా అతని సొంతమైంది. ఇంతకుముందు ఈ రికార్డు 768 ఫోర్లతో శిఖర్ ధావన్ పేరిట ఉండేది. ఫైనల్ మ్యాచ్‌లో తన ఇన్నింగ్స్ ఆరంభంలోనే ఒక క్లాసిక్ బౌండరీతో కోహ్లీ, ధావన్‌ను అధిగమించి 769 ఫోర్లతో అగ్రస్థానంలో నిలిచాడు.

ఈ రికార్డు ఐపీఎల్‌లో విరాట్ కోహ్లీ అసాధారణమైన ప్రతిభకు, నిలకడకు, ఆట పట్ల అతనికున్న అంకితభావానికి నిదర్శనం. సంవత్సరాలుగా, కోహ్లీ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో ఆర్‌సిబికి ఎన్నో చిరస్మరణీయ విజయాలను అందించాడు. పరుగుల యంత్రంగా పేరుగాంచిన కోహ్లీ, ఈ సరికొత్త రికార్డుతో ఐపీఎల్ చరిత్రలో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకున్నాడు.

విరాట్ కోహ్లీ సాధించిన ఈ వ్యక్తిగత ఘనత మాత్రం క్రికెట్ ప్రేమికులకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. అతని ఆటతీరు యువ క్రికెటర్లకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది అనడంలో సందేహం లేదు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ఫోర్ల రారాజుగా విరాట్ కోహ్లీ ప్రస్థానం చిరస్థాయిగా నిలిచిపోతుంది.

**43 పరుగులు చేసి విరాట్ కోహ్లీ ఔట్..**

15వ ఓవర్లో బెంగళూరు నాలుగో వికెట్ కోల్పోయింది. విరాట్ కోహ్లీ 43 పరుగులు చేసి ఔటయ్యాడు. అజ్మతుల్లా ఉమర్జాయ్ బౌలింగ్‌తో అతనికే క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు.



## విరాట్ కోహ్లీ స్లో ఇన్నింగ్స్...

### ఆర్సీబీకి విజయానికి దోహదం!

### ఫైనల్‌లో అతని పాత్రే కీలకం

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఐపీఎల్ 2025 ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చరిత్ర సృష్టించింది. తొలిసారి టైటిల్‌ను గెలుచుకున్న ఆర్సీబీ, ఫైనల్లో పంజాబ్ కింగ్స్‌పై ఘనవిజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్ అనంతరం చర్చల్లోకెళ్లింది మాత్రం %–% విరాట్ కోహ్లీ ఆడిన స్లో ఇన్నింగ్స్. ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 190 పరుగులు చేసింది. స్కోరు అట్టడుగుగా కనిపించినప్పటికీ, ఈ లక్ష్యం వెనుక కీలకంగా నిలిచిన ఇన్నింగ్స్‌లు కొన్ని ఉన్నాయి. ముఖ్యంగా విరాట్ కోహ్లీ ఆడిన ఇన్నింగ్స్ మ్యాచ్ మలుపు తిప్పింది. కోహ్లీ 35 బంతుల్లో కేవలం 43 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో 3 ఫోర్లు మాత్రమే ఉండగా, స్ట్రైక్‌రేట్ 122 కంటే తక్కువగా నమోదైంది. ఇది ఈ ఫార్మాట్‌కు తగ్గట్టు కాకపోయినా, మ్యాచ్ పరిస్థితుల దృష్ట్యా ఆ ఇన్నింగ్స్ ఆర్సీబీకి అత్యవసరంగా మారింది. ఒక ఎండ్ నుండి నిలిచి వికెట్లను కాపాడిన కోహ్లీ, సింగిల్స్–డబుల్స్‌తో స్కోరు ముందుకు తీసుకెళ్లాడు. ఆ సమయంలో ఫలితంపై ఒత్తిడి అధికంగా ఉండటంతో, అతని స్థిరత్వమే స్కోరును స్థిరంగా నడిపించడంలో కీలకమైంది. అనంతరం లక్ష్య చేధనలో పంజాబ్ బ్యాటింగ్ విఫలమై, ఆర్సీబీ సునాయాస విజయాన్ని సొంతం చేసుకుంది. పరిశీలనార్థంగా, తొలి ఇన్నింగ్స్ తర్వాత సోషల్ మీడియాలో కోహ్లీపై "టెస్టు మోడ్" లో ఉన్నాడంటూ విమర్శలు వెల్లువెత్తినప్పటికీ, ఆర్సీబీ గెలిచిన తర్వాత అందరికీ అతని ఇన్నింగ్స్ విలువ అర్థమైంది. 18 ఏళ్ల నిరీక్షణకు చెక్ పెడుతూ ట్రోఫీని ఎగరేసిన ఆర్సీబీ విజయానికి కోహ్లీ ఇన్నింగ్స్ ఎంతో బాధ్యతాయుతంగా సహకరించిందని స్పష్టమైంది.

# పవన్ అభిమానులకు మరో శుభవార్త


## త్వరలోనే ఉస్తాద్ భగత్‌సింగ్ షూటింగ్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌కి టాలీవుడ్‌లో ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన సినిమాల కోసం అభిమానులు కళ్లల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తుంటారు. అయితే రాజకీయాల వలన పవన్ కళ్యాణ్ సినిమాలు కాస్త తగ్గించాడు. దాదాపు రెండేళ్ల క్రితం మేనల్లుడు సాయి దుర్గా తేజ్ తో కలిసి 'బ్రో అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. జూలై 28, 2023లో ఈ విడుదల అయ్యింది. ఆ తరువాత మళ్ళీ స్క్రీన్ మీద కనిపించలేదు పవన్. అయితే 'హరి హర వీరమల్లు'తో ఈ నెల 12న థియేటర్లలోకి రానున్నారు. మరోవైపు తాను కమిట్ అయిన ఓజీ చిత్ర షూటింగ్ కూడా శరవేగంగా జరిగేలా ప్లాన్స్ చేసుకున్నారు పవన్ .ఇప్పటికే ఓజీ చిత్ర రిలీజ్ డేట్ కూడా ప్రకటించారు. సెప్టెంబర్ 25న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుందని ఇటీవలే పోస్టర్ ద్వారా తెలియజేశారు. ఇక పవన్ కమిటైన మరో చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. ఈ సినిమా ఎప్పుడు సెట్స్ పైకి వెళుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా గమనిస్తూ వస్తున్నారు. ఎట్టకేలకి దీనిపై హరీష్ శంకర్ క్లారిటీ- ఇచ్చారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ దర్శకుడు హరీశ్ శంకర్ మంగళవారం ఉదయం విఐపి విరామం సమయంలో దర్శించుకున్నారు. స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా... ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మీడియాతో హరీశ్ శంకర్ మాట్లాడుతూ... జూన్ రెండవ వారంలో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా షూటింగ్ ప్రారంభం కానుందని తెలియజేశారు. సినిమా షూటింగ్ ప్రారంభానికి ముందు స్వామివారి ఆశీస్సులు కోసం తిరుమలకు వచ్చామని హరీష్ తెలియజేయడంతో పవన్ అభిమానుల ఆనందానికి అవధులు లేవు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న విషయం తెలిసిందే. సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఒక స్పెషల్ అప్డేట్ ఉ ంటుందని నిర్మాత రవిశంకర్ ఇటీవల వివరణ ఇచ్చిన విషయం విదితమే.

# ప్రభాస్ అభిమానులకు ఇక పండగే


## 16న రాజాసాబ్ టీజర్ విడుదల



ప్రభాస్ అభిమానులకు ఇక పండగే. త్వరలోనే శుభవార్త అంటూ వార్తలు వస్తున్నాయి. కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' భారీ అంచనాల మధ్య రానున్నది. ఈ మూవీ అప్‌డేట్ గురించి అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా నిర్మాణ సంస్థ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా టీజర్ జూన్ 16న రానున్నట్లు తెలిపింది. అలాగే డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఓ పోస్టర్‌ను పంచుకుంది. ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్' పైనే ఉంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్, సంజయ్‌దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన వీడియోలు, పోస్టర్‌లు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తూ దర్శకుడు మారుతీ పోస్ట్ పెట్టారు. 'మీ అందరకీ ప్రామిస్ చేసినట్లే మీరు కోరుకున్నట్లు- ప్రభాస్‌ను బిగ్‌స్క్రీన్‌పై చూస్తారు. ఆరోజు అభిమానులకు పండగే. మీలో జోష్ నింపేందుకు మరిన్ని అప్‌డేట్స్ రానున్నాయి' అని క్యాప్షన్ పెట్టారు. మారుతి - ప్రభాస్ కాంబోలో వస్తోన్న తొలి చిత్రమిది. తమన్ ఇప్పటికే ఈ సినిమాలో నాలుగు పాటలు పూర్తి చేసినట్లు ఆయన చెప్పారు. వైవిధ్యమైన థీమ్స్‌తో వీటిని డిజైన్ చేసినట్లు- వెల్లడించారు.

# దీపికా ఇక్కడ తగ్గిందా?

అల్లు అర్జున్ నటిస్తున్న '%ూూూ%22' (%ూూూ22ఇూూ%6) సినిమా టాలీవుడ్‌లో భారీ హైప్‌ను సృష్టిస్తోన్న విషయం తెలిసిందే. 'పుష్ప 2: ది రూల్' సక్సెస్ తర్వాత, అట్లీ డైరెక్షన్‌లో సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా యాక్షన్ డ్రామా రూ. 800 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. 'పారలల్ యూనివర్స్' జానర్‌లో రూపొందుతోందని, అల్లు అర్జున్ ట్రిపుల్ రోల్‌లో కనిపించనున్నాడని ఇప్పటికే వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ సినిమా 2026 చివరిలో విడుదల కానుంది, దీని కోసం అల్లు అర్జున్ జూనియర్ ఎన్టీఆర్ ట్రైనర్ లాయిడ్ స్టీవెన్స్‌తో ఫిజికల్ ట్రైనింగ్‌లో బిజీగా ఉన్నాడు. ఇక దీపికా పదుకొణె హీరోయిన్‌గా నటిస్తున్నట్లు సమాచారం. ఇంతకుముందు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ సరసన 'స్పిరిట్' సినిమాలో నటించే అవకాశాన్ని దీపికా కోల్పోయింది. 'స్పిరిట్' నుంచి ఆమె తప్పుకోవడానికి రూ. 20 కోట్ల రెమ్యునరేషన్, 15% షేర్ డిమాండ్ చేయడమే కారణమని చర్చలు జరిగాయి. ఆమె డిమాండ్స్‌ను వంగా తిరస్కరించడంతో ఆమె ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకుందని సమాచారం. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్-అట్లీ సినిమాలో చేరడం దీపికాకు మరో భారీ అవకాశంగా మారింది. ఈ సినిమాలో జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, భాగ్యశ్రీ బోర్సే వంటి హీరోయిన్లు కూడా నటిస్తున్నారని సమాచారం. స్టార్ హీరోయిన్లతో రూపొందుతున్న ఈ సినిమాలో చేరడానికి దీపికాకు ఎలాంటి అభ్యంతరం లేదని, ఒక భారీ తెలుగు ప్రాజెక్ట్‌లో భాగం కావాలనే ఆమె ఈ సినిమాను ఎంచుకుందని అంటున్నారు. అయితే, ఈ సినిమా కోసం ఆమె రెమ్యునరేషన్ గురించి సస్పెన్స్ నెలకొంది. లేటెస్ట్ బజ్ ప్రకారం, దీపికాకు ఈ సినిమాలో ఎలాంటి షేర్ ఇవ్వడం లేదని, ఆమె 'కల్కి 2898 %ూణ%' సినిమాకు తీసుకున్న రెమ్యునరేషన్‌నే ఈ సినిమాకు కూడా తీసుకుంటుందని తెలుస్తోంది. 'కల్కి 2898 %ూణ%' కోసం ఆమె రూ. 15 కోట్లు ం %+ూ% తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే, ఈ రెమ్యునరేషన్ విషయంలో ఆమె ఎందుకు తగ్గిందని అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. బహుశా స్పిరిట్ డేట్స్ కంటే %ూూూ%22 సినిమా డేట్స్ తక్కువ అడిగి ఉంటారనే కామెంట్స్ వస్తున్నాయి. అలాగే ఆమె డిమాండ్స్ కి కొన్నింటికి ఓకే చెప్పి ఉండవచ్చని మరో వాదన. ఏదేమైనా స్పిరిట్ తో వచ్చిన నెగిటివ్ వైబ్ ను పోగొట్టుకునేలా.. వెంటనే మరో పెద్ద సినిమా చేయాలని ఆలోచించి ఉండవచ్చు అని మరికొందరు అంటున్నారు.



# అందాల ఆరబోతపై నెటిజన్ల ట్రోల్

## ఘాటుగా సమాధానం ఇచ్చిన మాళవికా మోహనన్

ఈ రోజుల్లో అందాల ముద్దుగుమ్మలు గ్లామర్ షో చేయడం మనం చూస్తూనే ఉన్నాం. సినిమా ఆఫర్స్ తగ్గిన సమయంలో నిత్యం అందాలు ఆరబోస్తూ రచ్చ చేస్తున్నారు. అయితే గ్లామర్ షో సమయంలో కొందరు దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు చేస్తుంటారు. ఈ క్రమంలోనే ఓ ముద్దుగుమ్మని దారుణంగా ట్రోల్ చేయడంతో ఆమె ఇచ్చిన సమాధానం అందరిని ఆశ్చర్యపరిచింది. నేను ఒక్కదానినే అందాలు ఆరబోయడం లేదు.. మిగతా హీరోయిన్స్ కూడా అదే చేస్తున్నారంటూ కామెంట్ చేసింది. ప్రస్తుతం ఈ అమ్మడి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మలయాళం, తమిళం, తెలుగు చిత్రాల్లో నటిస్తూ తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మాళవిక మోహనన్ నెటిజన్ల ట్రోల్స్‌కు గట్టిగా సమాధానం ఇచ్చింది. 2011లో మలయాళ సినిమా ద్వారా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఈ మలయాళీ ముద్దుగుమ్మ ఇప్పటివరకు 60పైనే సినిమాల్లో కథానాయికగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించి పేరు తెచ్చుకుంది. ఇటీవల ఈ భామ నటించిన రెండు మలయాళ చిత్రాలు తంకమణి , వన్స్ అపాన్ ఏ -టైమ్ ఇన్ కొచ్చి విడుదలై మంచి గుర్తింపును తీసుకువచ్చాయి. వరుస సినిమా ఆఫర్స్‌తో ఫుల్ జోరులో ఉన్న ఈ ముద్దుగుమ్మ అందాల వడ్డింపులో ఏ మాత్రం కాంప్రమైజ్ కావడం లేదు. తరచు తన గ్లామర్ షోతో రచ్చ చేస్తూనే ఉంటు-ంది. అయితే దీనిపై కొందరు నెటిజన్స్ ట్రోల్ చేశారు. అవకాశాల కోసమే మాళవిక అలా తన బాడీ చూపించుకుంటుందని కొందరు కామెంట్స్ చేశారు. దీని గురించి తాజాగా స్పందించిన మాళవిక మినన్.. నేను ఎప్పడు కూడా ఛాన్స్‌ల కోసం గ్లామర్ షో చేయలేదు. అయిన అందాలు చూపించడంలో తప్పేంటి. మలయాళ చిత్రాలలో ఎక్స్‌పోజ్ చేసే ఛాన్స్ ఉండదు. తెలుగు, తమిళ భాషలలోనే అలా నటించవచ్చు. ముఖం చూపించకుండా సోషల్ మీడియాలో నా గురించి రాసే వారిని నేను పట్టించుకోను. అయిన నేను ఒక్కదానినే గ్లామర్ ఫొటోలు షేర్ చేయడం లేదు, చాలా మంది హీరోయిన్స్ అలానే చేస్తున్నారు అని పేర్కొంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.





# కూతురితో రానా నాయుడు నటి అలా.. అంతా ఒక్కసారిగా షాక్!

రానా నాయుడు వెబ్ సిరీస్ తో టాలీవుడ్ లో బాలీవుడ్ నటి సుర్వీన్ చావ్లా మంచి క్రేజ్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ సిరీస్ సీక్వెల్ కూడా త్వరలో నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవ్వనుంది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన మదర్ హుడ్ గురించి పలు ఇంట్రెస్టింగ్ వ్యాఖ్యలు చేశారు. దీంతో అంతా ఒక్కసారిగా షాక్ అయ్యారు! సుర్వీన్ చావ్లా కుమార్తె వయసు మూడేళ్లట. ఆమె ఇంట్లో ఉండే శానిటరీ ప్యాడ్స్ సహా ఇతర పరిశుభ్రత వస్తువులను తరచూ చూస్తుంటుందని ఆమె చెప్పారు. అది కూడా ఉత్సుకతతో చూస్తుందని తెలిపారు. అందుకే ఆ వస్తువులతోపాటు వాటి యూసెజ్ ను కుమార్తెకు చెప్పాలని నిర్ణయించుకున్నట్లు సుర్వీన్ చెప్పడం గమనార్హం. “నా కుమార్తె తన బాడీ కోసం అన్ని విషయాలు తెలుసుకోవాలి. అందులో ఏదీ దాచాల్సిన అవసరం లేదని భావిస్తున్నా. యోలిని, రుతుస్రావం వంటి పదాలను ఉపయోగిస్తుంటా. కానీ ఆమెది చిన్న వయసు. అందుకే ప్రతీ అర్థం చేసుకోవడానికి టైమ్ పడుతుంది. అందుకే సింపుల్ లాంగ్వేజ్ లో వివరిస్తా” అని సుర్లీన్ చావ్లా తెలిపారు. అయితే తన కుమార్తె పెరిగే కొద్ది.. సామాజిక ఆంక్షలు అనుభవించకూడదని కోరుకుంటున్నట్లు చెప్పారు సుర్వీన్. డాటర్ తో తనవి ఎప్పుడూ కన్వర్జేషన్స్ ఓపెన్ ఉంటాయని తెలిపారు. దీంతో ఇప్పుడు ఆమె కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సుర్వీన్ విధానాన్ని కొందరు ప్రశంసిస్తున్నారు. మరికొందరు అసౌకర్యంగా ఉ న్నప్పటికీ ఆమె నిజాయితీని అభినందిస్తున్నారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463